

శాలి - శక 1882

శ్రీ శార్వరి పంచాంగమ్

(శ్రీ భారత ప్రభుత్వ నిర్ణయానుగతమ్)

1960 - 61



జ్యోతిషరత్న - జ్యోతిషాచార్య

పండిత : యం. వి. విద్యానాధ శాస్త్రి

శ్రీ శారదా విద్యా పీఠమ్ - ఏలూరు.

రు 1-6-0



గురుపాదుకా విజయతే తరామ్.

భారతప్రభుత్వ నిర్ణయానుగుణం

శాలి - శక 1882.

శ్రీ శార్వరి పంచాంగమ్



వారణాశీ (Benaras) స్థ
రాజకీయ కళాశాలా జ్యోతిశ్శాస్త్ర ప్రధానాధ్యాపక
మహామహోపాధ్యాయ, పండిత
మురళీధర ఝా జ్యోతిషాచార్య ప్రముఖశిష్యాణాం

దైవజ్ఞభూషణ, పండిత
శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిణామన్తేవాసినా

హేలాపురీ (ఏలూరు) స్థిత
శ్రీ శారదా విద్యాపీఠాధ్యక్షేణ
జ్యోతిషరత్న, జ్యోతిషాచార్య,
పండిత: యం. వి. విద్యానాథ శాస్త్రిణా
సమ్యగ్విరచితమ్.
ప్రకటీకృతంచ.

సర్వాధికారములు - సర్వహక్కులు
శ్రీ శారదా విద్యాపీఠాధ్యక్షాధీనము

*

గురువందనమ్

శ్లో॥ దైవజ్ఞ ప్రథమస్య పూర్ణయశసః శ్రీ బాల పూర్ణన్వయః
పుత్రః శ్రీ పిడపర్తి వంశజని సుబ్రహ్మణ్యశాస్త్రీకృతీ
సూర్యార్యాది పురాతనాద్యతన సిద్ధాన్తేము గోలాదివిత్
త్రిస్కంధాంబుధిపారగోవిజయతే సేవేత మన్మద్గురుం॥

*

ముఖ్యగమనిక

ఇందు కాలమానము ఘటి కాదులలోనేగాక గంటలలోగూడ జూపబడినది. భారతీయ కాలమానము (Indian Standard Time) ఉదయము గం. 5-30 లు మొదలు మఱుచటి దినము ఉదయము వఱకు నగు గం. 5-30 లను గం. 29-30 లుగ నిర్ణయించి వాడబడినది.

—విద్యానాథశాస్త్రి.

*

ముద్రాపకులు
శ్రీ ఆంజనేయ పవర్ ప్రెస్ - పవరుపేట - ఏలూరు

శ్రీః

శ్రీ బాలా త్రిపుర సుందర్యై నమః

అభ్యర్థన

శ్లో॥ నమశ్శివాభ్యాం సవినాయకాభ్యాం
జగత్పితృభ్యాం భువనేశ్వరాభ్యాం
నమోగురుభ్యోథ నవగ్రహేభ్యో
నమోవశిష్ఠాది మహామునిభ్యః ॥

ప్రియమహోదయా !

వేదశాస్త్రోక్తములగు నిత్యనైమిత్తికాది వివిధ కర్మసాధనకాధారభూతములు, జ్యోతిషిక విషయములలో ఫలానయనమున కత్యన్తావశ్యకములు నైనపంచాంగములు మన భారతావనియందు ప్రకృతము మతభేదముల ననుసరించి పెక్కు తెఱంగుల నేర్పడియున్నవి. అందుచే నవి జాతకాది విషయములలో ఫలభాగములకు వైకల్యములను గలిగించుచుండుటయేగాక వేదశాస్త్రములయం దభిమానముగలిగి శ్రౌత స్మార్తాది కర్మల నాచరించువార కర్మలలో కొంతవఱకు భ్రష్టత్వమును గలిగించుచున్నవి. మఱియు నిదానీంతన పంచాంగములు మతభేదముల ననుసరించి, భిన్న భిన్న పద్ధతులతో నేర్పడుచున్నందున, వానిలో నేరెండుమతముల పంచాంగములలో నైనను, ఒకేవిషయమును గుఱించి చూచిన ఒకదానికొకటి సరిపడక వేర్వేఱుగ నుండుటకు మూలకారణమైయున్నది.

సహజముగ గ్రహగతుల మార్పులననుసరించి సిద్ధాన్తము లప్పుడప్పుడు మార్పు నందుచుండును. అందుచే నితః పూర్వము వరాహమిహిరుఁడు (సుమారు 1400 సం॥రములకు పూర్వము) తన కాలమునకు సరియగునట్లు గ్రహగతుల మార్పులననుసరించి సిద్ధాన్తములో సంస్కరింపవలసిన యావద్విషయముల జక్కఁగా నిర్ణయించి, సంస్కరించి జ్యోతిస్సిద్ధాన్తములకు మహోపకృతి నొనర్చియున్నాఁడు. పిమ్మట రానురాను హైందవరాజుల ప్రోత్సాహము తగ్గినకారణమున కొన్నిశతాబ్దములుగ మన సాంఘికజీవిత, విద్యాజీవిత, మతజీవితములలో నల్లకల్లోల మేర్పడుటచే, సిద్ధాన్తులు స్తంభించుట తటస్థించి, సిద్ధాన్తము దవసరమైన మార్పులు జేయబడని కారణమున ననేకమతము లేర్పడుటయు, వాని ననుసరించి పలువిధములగు పంచాంగములుండుటయు తటస్థించినది.

ఏతాదృశస్థితిలో మన ఆంధ్రాశనియం దిటీవల అనగా రమారమి 60 సం॥రములకు పూర్వమునుండి మఱల గ్రహగతులమార్పుల ననుసరించి తిరుగ సిద్ధాన్తములో సంస్కారము జెందవలసిన విషయములను సశాస్త్రీయముగ సంస్కరించుచు ననేకసభలను జేయుచు, జేయించుచు, సిద్ధాన్తీకరించుచు బ్రహ్మశ్రీ స్వర్గీయ శ్రీ మత్పిడపర్తి చినపూర్ణార్య సిద్ధాన్తులవారును, వారి పుత్రులును, మద్దేశికవరేణ్యులు నైనబ్రహ్మశ్రీ శ్రీ కళ్యాణ వీరభద్రదీక్షితులవారు, శ్రీసుబ్రహ్మణ్య శాస్త్రిగారు, శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారు, వారి శిష్యబృందమును వేదశాస్త్రసమ్మతము, సకలప్రమాణసిద్ధము, సర్వకర్మ విషయ పరిగ్రాహ్యమునగు దృగ్గణిత పంచాంగమును రచించి ప్రచురించుచునే యున్నారు. ఐనను నేటి

ప్రజానీకములో నేపద్ధతి పంచాంగము పరిగ్రాహ్యమో తెలియక ఆందోళనము గలుగుచు నేయున్నది. మఱియు మనఆంధ్రదేశమందు మాత్రమే గాక యితర రాష్ట్రములందును భిన్న భిన్న పద్ధతులతో పంచాంగము లున్నందున నచ్చటి ప్రజలు గూడ నేపత్సు పంచాంగము పరిగ్రహించ వలసినదియు తెలియక ఆందోళనము నొందుచు నేయున్నారు.

ఏతద్విషయములను మన భారత ప్రభుత్వము చక్కగా గమనించి, సర్వప్రజానీకము వివిధమత పంచాంగములచే ననర్థముల నందకుండ, ఒకే పద్ధతిని పంచాంగముండు టత్యావశ్యకమని గుర్తించి, నిశ్చయించి, యావద్భారత మందలి పంచాంగములను సంగ్రహించి, క్రోడీకరించి, పరిశోధించి, వివేచనము గావించి, అంశ వేదశాస్త్రములకు భిన్నము గాకుండ, జ్యోతిశ్శాస్త్రాను గుణ్యముగ నద్యతన కాలమునకు సంస్కరింపవలసిన విషయములను లెస్సగా సంస్కరించి, వేదశాస్త్ర ప్రమాణ సమ్మతము, సకల భారత వర్షీయ విద్వత్సమ్మతము, న్యాయసిద్ధము, ధర్మబద్ధము, శృతి స్మృతి శాస్త్ర పురాణాగమోదితములునగు నిత్యనైమిత్తికాది వివిధకర్మ సాధనోపయుక్తము, ప్రత్యక్షజనకమునైన పంచాంగమును నిర్ణయించి తెలుపుటకు క్రీ. శ. 1952 సంవత్సరములో శ్రీ డాక్టర్ మేఘునాథ్ సాహా (ఛైర్ మెన్) యన్. సి. లహరీ (సెక్రటరీ) ప్రొఫెసర్ ఎ. సి. బెనర్జీ, డాక్టర్ కె. యల్. డఫ్టారి, జె. యస్. కరన్ డికార్, డాక్టర్ ఘోరక్ ప్రసాద్, ప్రొఫెసర్ ఆర్. వి. వైద్యగార్లను సభ్యులుగ నియమించి పంచాంగ సంస్కరణసంఘము (Calendar Reform Committee) నేర్పఱచినది.

ఈ పంచాంగ సంస్కరణ సంఘమువారు భారత దేశములోని పంచాంగముల నన్నిటిని సేకరించి, విమర్శించి పరిశీలింపగా త్రింశద్విధ (మత)ములగు పంచాంగము లున్నవని తేల్చి, బహుళతరశ్రమమై ప్రతి విషయమును జక్కగా చర్చించి, విమర్శించి, పరిశీలించి, న్యాయమును స్థిరీకరించి భారతదేశమంతటను ఒకేవిధముగ నుండవలసిన పంచాంగ క్రమము మున్నగు పెక్కు విషయములతో దమ అభిప్రాయమును 1952 సంవత్సరములో The Report of the Calendar Reform Committee అను పేరుతో శ్రీ భారతప్రభుత్వమున కందజేసినది. అద్దానిం గమనించి అంగీకరించినట్లును, భారతదేశమంతటను లోక వ్యవహారార్థమై విషువద్గినమైన 22–3–1957 తేదీ అర్ధరాత్రి మొదలు శాలివాహనశకము సాయన సౌరమానముచే కాలమానము నమలు జరుపబడునట్లును 23–10–1956 తేదీని ప్రకటించినది.

శ్రీ శ్రీ భారతప్రభుత్వముచే నియమింపబడిన పంచాంగ సంస్కరణ సంఘమువారి నిర్ణయముల ననుసరించి, ఈ పంచాంగములో గ్రహ సంచారము, తిథ్యాదికము మున్నగునవి వ్రాయబడినవి. నూతన వేధశాలలందు గనుగొనబడి, నూతన సంస్కారములచే సాధింపబడిన ఈ తిథ్యాది గ్రహసంచారములే పంచాంగమున వ్రాసినట్లు ఆకాశమున సరిగా గన్పించు(ప్రకాశించు)చును. గాన నీ పంచాంగము సకల శృతి స్మృతి శాస్త్ర పురాణాగమాది ప్రతిపాదితమైన సంధ్యావందన సంక్రాంతి మహాలయ మన్వాది యుగాది దర్శ, శ్రాద్ధ పితృశ్రాద్ధాది నిత్య కర్మానుష్ఠాన కాలనిర్ణయమునకును, కేదార వరలక్ష్మీవ్రత దేవతామహోత్సవ

ధర్మకార్య దండయాత్రాది నైమిత్తిక క్రియాకాల నిర్ణయమునకు నుపయుక్తమగుటయేగాక జ్యోతిషిక విషయములలో ఫలానయనమున కత్యంతోపయుక్తము, లౌకిక వ్యవహారములందు వివిధవిషయ నిర్ణయోపయుక్తముగ రచించి ఆంధ్ర సోదరబృందమున కందఁజేయఁ గలుగుట పరాంబిక కరుణావిశేషమే.

శ్లో॥ సర్వేవై సుఖినస్సంతు సర్వేసన్తునిరామయాః ।
సర్వేభద్రాణి పశ్యన్తుమాకశ్చిద్దుఃఖమాప్నుయాత్ ॥

సకలజన శ్రేయోభిలాషి,

విద్యానాథ శాస్త్రి.



శ్రీః

శ్రీగురు పాదుకావిజయతే తరామ్
శ్రీ సరస్వతీ శ్రుతిమహతీ మహీయతామ్.

శ్రీ శార్వరి సం॥ర పంచాంగమ్

—♦ ఇష్టదైవ వందనమ్ ♦—

శ్లో॥ ఐం క్లీం సౌః శ్రీం హంసః
దద్యాచ్ఛంమే విద్యామ్ ॥౧॥

శ్లో॥ మనూనాం మనువిద్యానాం విద్యానాంయస్సుధీ ర్గురుః।
సుభగానందనాథాఖ్యస్సోపదేష్టా ప్రదీవ్యతి ॥

శ్లో॥ అంకాధిరూఢయాశ్రీ
వల్లభయాఽఽశ్లిష్ట సుందరస్వాంకమ్।
కుంకుమ పంకిల దేహం
శంకరతనయం నమామి వాక్సిద్ధ్యై ॥౨॥

శ్లో॥ నవనవ ముక్తాహారాం
నవమణివలయాం నవాంబరధరాన్తామ్।
పీనపయోధరభారాం
సరసిజనయనాం సరస్వతీం వందే ॥3॥

శ్లో॥ వటతరునికటనివాసం
పటుతర విజ్ఞాన ముద్రిత కరాబ్జమ్।
కంచనదేశికమాద్యం
కైవల్యానంద కందళం వందే ॥౪॥

శ్లో॥ రవిశశిభూసుతసౌమ్యాన్
సురగురు కవిరవిజ సూత్థరాహుముఖాన్ ।
ఖచరానష్టదిగీశా
నింద్రహుతాశనయమాదికాన్ వందే॥ ॥౫॥

—♦ రాష్ట్ర ప్రశంస ♦—

సీ॥ శ్రీశైవవైష్ణవ శ్రీశాక్త పుణ్యస్థ
లీ జగజ్జనుతిరాజితమ్ము
కృష్ణవేణీపినాకిని గౌతమీతుంగ
భద్రాస్రవంతికా భాసితమ్ము
త్రైకాల్యఫలిత సర్వప్రజాజీవన
వివిధసస్యావళీ విస్తృతమ్ము
ప్రేక్షకానంద సంప్రీతి ప్రదోద్యాన
వివిధోప వనచయ విలసితమ్ము

గీ॥ శాస్త్రవిజ్ఞాన శోభాల సంపదమల
గోకృషియుత చతుర్వర్ణ ప్రాకటమ్ము
రాష్ట్రరాజిత సంపద్విరాజితమ్ము
పటుతరాంధ్ర ప్రదేశమ్ము పావనమ్ము.

—♦ మండల ప్రశంస ♦—

మ॥ రమణీయంబయి మోదంబయిన యీ
రాష్ట్రమ్ము నందాత్రి తో
త్తమ శాస్త్రజ్ఞ కవీశ్వర ప్రకరమై
ధర్మప్రధా యుక్తమై
సుమనశ్శోభిత సత్సుకేళిలయమై
సొంపారు గ్రామాలు, ప
శ్చిమగోదావరి మండలమ్ము కరమున్
శిష్టప్రశంసార మై॥

—♦ నగర ప్రశంస ♦—

సీ॥ శ్రీ మజ్జనార్దన శ్రీ శక్తి మందిరా
దిక మహావైభవోద్దీపితమ్ము
వితతాన్న సత్రప్రవిఖ్యాత వాణిజ్య
వివిధయంత్రాగార విస్తృతమ్ము
వైద్యవిద్యా మందిరోద్యత్కళా సత్ప్ర
ధానన్యాయస్థానమానితమ్ము
పండితాఖండల మండల సుకవి వే
దండరాట్సందోహ మండితమ్ము

గీ॥ పరమభాగవతోత్తమ ప్రాకటమ్ము
బ్రహ్మవిద్యాధురీణ సంవాసితమ్ము

ప్రవిమలానంద కందవిభాసురమ్ము
పావనతరమ్ము హేలాపురీవరమ్ము.

—♦ వంశాను కథనము ♦—

ఉ॥ ఆది పితామహప్రభువు
నాశ్రితరక్షణశాలి, దేవ దై
తోయ్యదము మూలపూరుషున
నూనమహత్వవిభాసి, వేద వి
ద్యాదయితున్, మునీంద్రనివ
హోద్యుని, రెండవసృష్టికర్తఁద
త్సాధు వరేణ్యుకశ్యపు, న
దారమతిన్ సతమున్ భజించెదన్॥

గీ॥ తద్విమలకశ్యపర్షి గోత్రమ్మునందు
దనరుమామకవంశ ముదారకీర్తి
కాస్పదంబయి మునుపట్ల యానెడివంశ
మఖిల సజ్జనసంస్తుత్యమగుచు ధరణి॥

సీ॥ వేదార్థవేత్తయా వీరావధాని ప్ర
పౌత్రుడై యేగుణి వఱలుచుండు
వైయాకరణియయి బరగు సుబ్రహ్మణ్య
శాస్త్రికిం బౌత్రుడే సజ్జనుండు
అతులసూర్యోపాసనాశాలీ వీరావ
ధాని తనూజుడే ధర్మమూర్తి
తన్మహనీయతండనరు విద్యామూర్తి
ప్రాజ్ఞసుతుండు సూరావధాని॥

గీ॥ తత్తనూజుండు, నన్నన్నతండ్రి ధర్మ
వర్తి, నిర్మలకీర్తి, కృపాప్రపూర్తి
భూసురవరుండు, విజ్ఞానభాసురుండు
సుగుణగణరాజి; శ్రీకృష్ణసోమయాజి॥

గీ॥ అదిర ! యేతన్మహామహుండాశ్రమోత్త
మమ్ము, గార్హస్థ్యముం గొనె మాన్యఘణితి
గృహిణిగాగొని, శీలసమృద్ధి నలరు
అన్నపూర్ణాంబ నెలమి దైవారుచుండ॥

గీ॥ అట్టిగుణవతి, అన్నపూర్ణాంబగర్భ
శుక్తిముక్తాఫలంబున సొంపునింప
వఱలితిన్ నన్నిలన్ వీరభద్రశాస్త్రి
యంచుబిలుతురు సజ్జనులంచితముగ॥

కం॥ మానిత శ్రీ విద్యాదీ
క్షానిర్మల సమయమందు మద్గురువరు డ
జ్ఞానవిదూరుడు, నను "వి
ద్యానాథుడ" టంచు బలికెనతుల మనీషన్॥

శ్లో॥ సోఽహంముదాసత్కృపయాచదేవ్యా
సిద్ధాన్త పంచాంగ మిదంకరోమి।

ప్రీత్యాఽనుగృహ్ణంతుగుణాన్ గుణజ్ఞా
హంసోయథాక్షీర మివాంబుమిశ్రమ్॥

—♦ జ్యోతిశ్శాస్త్ర ప్రశంస ♦—

అత్రమనువర్థ ముక్తావళ్యాం :—

శ్లో॥ చాతుర్వర్ణ్యం త్రయోలోకాశ్చత్వారశ్చాశ్రమాః పృథక్-
భూతంభవ్యం భవిష్యంచ సర్వం వేదాత్ప్రసిద్ధ్యతి॥
పితృదేవ మనుష్యాణాం వేదచక్షుస్సనాతనం।
తచ్చక్షుర్జ్యోతిషంశాస్త్రం దివ్యంజ్ఞాన మతీంద్రియం॥

కించనారద సంహితాయాం :—

శ్లో॥ సిద్ధాన్తసంహితాహోరా రూపస్కంధత్రయాత్మకం।
వేదస్యనిర్మలం చక్షుర్జ్యోతిశ్శాస్త్ర మకల్మషం॥
వినైతదఖిలం శ్రౌతంస్మార్తం కర్మనసిద్ధ్యతి।
తస్మాజ్జగద్ధితాయేదం బ్రహ్మణానిర్మితం పురా॥

అపిచవేదాంగజ్యోతిషే :—

శ్లో॥ వేదాహియజ్ఞార్థమభిప్రవృత్తాః
కాలానుపూర్వావిహితాశ్చయజ్ఞాః।
తస్మాదిదంకాల విధానశాస్త్రం
యోజ్యోతిషం వేదసవేదయజ్ఞాన్ ॥ఇతి॥

అతఏవ వేదస్య ముఖ్యమిదమంగం చక్షూరూపత్వాత్తదప్యుక్తం

తత్రైవ శిక్షాయాం :—

శ్లో॥ శిక్షాఘ్రాణంతు వేదస్యముఖం వ్యాకరణంస్మృతం॥
జ్యోతిషామయనం చక్షుర్నిరుక్తం శ్రోత్రముచ్యతే।
ఛందఃపాదౌతు వేదస్యహస్తౌకల్పోఽథపఠ్యతే॥

వశిష్ఠసిద్ధాన్తేఽపి :—

శ్లో॥ వేదస్యచక్షుఃకిల శాస్త్రమేత
త్ప్రధానతాంగేషు తతోఽర్థజాతా।
అంగైర్యుతోఽన్యైః పరిపూర్ణమూర్తి
శ్చక్షుర్విహీనః పురుషోనకించిత్॥

అపిచ మూలసూత్రే :—

శ్లో॥ యథాశిఖామయూరాణాం నాగానాం మణయోయథా।
తద్వద్వేదాంగశాస్త్రాణాం జ్యోతిషం మూర్ధనిస్థితం॥

అపరాజితాయామపి :—

శ్లో॥ యథాదినం వినాసూర్యం శశాంకం శర్వరీవినా।
కుటుంబినోవినాపుత్రం శాస్త్రంవై జ్యోతిషం వినా॥

—♦ జ్యోతిశ్శాస్త్రప్రయోజనమ్ ♦—

అత్రగర్గః :—

శ్లో॥ జ్యోతిశ్చక్రేతులోకస్యసర్వస్యోక్తం శుభాశుభం।
జ్యోతిర్జ్ఞానంచయోవేద సయాతిపరమాంగతిం॥

సూర్యసిద్ధాన్తేఽపి :—

శ్లో॥ దివ్యంచక్షుర్గ్రహర్క్షాణాం దర్శితం జ్ఞానముత్తమం।
విజ్ఞాయార్కాదిలోకేషు స్థానం ప్రాప్నోతి శాశ్వతం॥

మనుస్మృతావపి :—

శ్లో॥ యజ్ఞాధ్యయన సంక్రాన్తి శ్రాద్ధషోడశకర్మణాం।
ప్రయోజనంచ విజ్ఞేయం తత్తత్కాల వినిర్ణయం॥

అపిచగ్రంథాంతరే :—

శ్లో॥ అప్రత్యక్షాణి శాస్త్రాణివివాదస్తేషు కేవలం।
ప్రత్యక్షం జ్యోతిషం శాస్త్రం చంద్రార్కౌ యత్రసాక్షిణౌ॥

—♦ దైవజ్ఞ లక్షణమ్ ♦—

అత్రమాండవ్యః :—

శ్లో॥ ఏవంవిధస్య శృతినేత్ర శాస్త్ర
స్వరూప భర్తుః ఖలుదర్శనంచ।
విహన్త్యశేషం కలుషంజనానాం
షడబ్దజం ధర్మసుఖాస్పదంస్యాత్॥

స్మృతికౌముద్యామపి :—

శ్లో॥ వ్యక్తాంగః ఫలకాలవిత్సుకృతిమాన్పూర్వాపరస్మారకః
పాటీకుట్టుక బీజశాస్త్ర కుశలస్సిద్ధాన్తవిత్ప్రాంజలః।
భిన్నాభిన్న సవర్ణనాదిగుణనే భూయోమహానుద్యమీ
తుష్టుష్ట్యాది సమాస్సఏవగణకశ్లాఘ్యోవిదాం సంసది॥
అత్ర జ్ఞానవిశేషేణ జ్యోతిర్విదః పూజ్యతా తారతమ్యంపూజ్య

పాదైరభ్యధాయి, తథాచనారదః :—

శ్లో॥ దశవిధకృత పాపం హన్తిసిద్ధాన్తవేత్తా
త్రిదినజనితదోషం తంత్రవిజ్ఞస్సఏవ।
కరణభగణవేత్తా హన్త్యహోరాత్రదోషం
జనయతి ఘనమాఘం చాత్రనక్షత్రసూచీ॥

—♦ నక్షత్రసూచక లక్షణమ్ ♦—

అత్రవరాహమిహిరః :—

శ్లో॥ అవిదిత్త్వైవ యశ్శాస్త్రందైవజ్ఞత్వం ప్రపద్యతే।
సపంక్తి దూషకః పాపో జ్ఞేయోనక్షత్ర సూచకః॥

గ్రంథాంతరేఽపి :—

శ్లో॥ తిథ్యుత్పన్నంనజానన్తి గ్రహాణాంనైవసాధనం।
పరవాక్యేన వర్తన్తే తేవైనక్షత్రసూచకాః॥

అపిచ బృహత్సంహితాయాం :—

శ్లో॥ నక్షత్ర సూచకోద్దిష్టముపవాసం కరోతియః।
సవ్రజత్యంధతామిస్రం సార్ధమృక్షవిడంబినా।
నక్షత్రసూచకంపాపం భిషజం శుల్కజీవినం।
తాదృక్పౌరాణికాదీంశ్చ వాఙ్మాత్రేణాపినార్చయేత్॥

అతఏవభగవాన్ వశిష్ఠః :—

శ్లో॥ త్రిస్కంధ పారంగమ ఏవపూజ్యః
శ్రాద్ధే సదాభూసుర బృందమధ్యే

నక్షత్రతూపి ఖలుపాపరూపో
హేయప్సదాసగ్వసుధర్మకృత్యై॥

—♦ పంచాంగ స్వరూపమ్ ♦—

శ్లో॥ తిథిర్వారంచ నక్షత్రం యోగఃకరణమేవచ ॥
పంచాంగమితివిఖ్యాతం కాలో౽యం కర్మసాధకః ॥

—♦ పంచాంగ ప్రయోజనమ్ ♦—

శ్లో॥ జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రత్యక్షమపిగోపితం ।
చంద్రార్కౌ సాక్షిణౌత్రత్ర శ్రౌతస్మార్తాదిసాధనం ॥
వేదస్యజ్యోతిషాం శాస్త్రం చక్షురంగం భవేద్ధ్రువం ।
జ్యోతింషి సూర్యచంద్రాది గ్రహభానిభవన్తిహి ।
భగ్రహైర్జాయతే కాలస్సర్వాధారస్తుకాలతః ।
వేదోక్తాఖిలకర్మాణి కర్తవ్యానిబుధోత్తమైః ।
కర్మణాజాయతే భక్తిర్భక్త్యాజ్ఞానోదయంభవేత్ ।
జ్ఞానాదాత్మ పరిజ్ఞానమాత్మానాత్మ విచారతః ।
మోక్షసామ్రాజ్యపదవీంనరోయాతినసంశయః ।
అతః పంచాంగ లిఖితం కర్మకాలోచితం చరేత్ ।
తిథివారర్క్షయోగాఖ్య తిథ్యర్ధసహితాస్త్విమే ।
పంచావయవసంయోగాత్పంచాంగమితికీర్త్యతే ।
శ్రోతవ్యమేతత్పంచాంగం నిత్యం ప్రాతః ప్రభూత్తమైః ॥
రాజ్యకోశాశ్వదంతీనాం లాభక్షేమాభి వృద్ధయే॥.

—♦ పంచాంగ ఫల ప్రాశస్త్యమ్ ♦—

శ్లో॥ తిథేశ్చశ్రియ! మాప్నోతి వారాదాయుష్యవర్ధనం ।
నక్షత్రాద్ధరతేపాపం యోగాద్రోగనివారణం ।
కరణాత్కార్యసిద్ధిశ్చ పంచాంగఫలమీదృశం ।
కాలవిత్కర్మకృద్ధీమాన్ దేవతానుగ్రహంలభేత్ ॥

—♦ వత్సరారంభ కర్తవ్యమ్ ♦—

అత్ర సంహితాయాం :—

శ్లో॥ తైలాభ్యంగం స్నానమాదౌచకృత్వా
పీయూషోత్థం పారిభద్రస్య పత్రం ।
భక్షేత్సౌఖ్యం మానవో వ్యాధినాశం
విద్యాయుశ్శ్రీర్లభ్యతే వర్షమూలే ॥

తాత్ప :—ప్రతి మానవుడును సంవత్సరాది దినంబున బ్రాహ్మ ముహూర్తమున నిద్రనుండిలేచి, ప్రాతఃకృత్యములను నెఱవేర్చుకొని, యదావిధిగా సుగంధతైలాదులతో అభ్యంగస్నానముజేసి, పిమ్మట వేపచిగుళ్లను భక్షింపవలయును. ఇందుచే సౌఖ్యము, ఆరోగ్యము, విద్య, ఆయువు, ఐశ్వర్యము సంభవించును. తరువాత

శ్లో॥ పారిభద్రస్య పత్రాణి కోమలాని విశేషతః ।
సుపుష్పాణి సమానీయ చూర్ణం కృత్వావిధానతః ॥
మరీచి హింగులవణ జీరకేణచ సంయుతం ।
అజామోదాయుతంకృత్వా భక్షయేద్రోగ శాంతయే ।

భక్షన్ సౌఖ్యం మానవోహి వ్యాధినాశశ్చ విందతి ।
విద్యాబలాయుః కాంతిశ్చ శ్రియం ప్రాప్నోతి హాయనే॥

తా. పుష్పములతో నిమిడియున్న మృదువైన వేపచిగుళ్లను తెచ్చి, మెత్తగానూరి, అంగ, మిరియాలు, ఇంగువ, ఉప్పు, జీలకఱ్ఱ, వాము అను నైదు వస్తువులనుచేర్చి మెత్తగాదంచి, దానిని భక్షించిన యెడల నా వత్సరమునందు ఆరోగ్యము, సౌఖ్యము, బలము, విద్య, ఆయువు, కాంతి, ఐశ్వర్యము గలుగును.

భక్షణమంత్రః:

శతాయుర్వజ్రదేహాయ సర్వసంపత్కరాయచ ।
సర్వారిష్ట వినాశాయ నింబస్యదళ భక్షణం॥ ఇతి.





శ్లో॥ పంచాంగస్థంగణేశం ద్విజగణకయుతం పూజయిత్వార్థి బృందం
సంతోష్యానేకదానైః పరమసుఖయుతో భోజయిత్వాన్నమిష్టం
శృణ్వన్గీతాని వాద్యానిచ వివిధకథాస్తద్దినం సంక్రమేత
క్రీడన్ స్త్రీభిస్సార్థం నిశిరహసి నరోయావదబ్దం సుఖీస్యాత్॥

తా. అనంతరమున పంచాంగమునందుగల గణేశుని, బ్రాహ్మణులను, జ్యోతిర్విదులను బూజించి, పిమ్మట నర్థినుల ననేకప్రకారములగు దానములతో సంతోషపరచి, షడ్రసోపేతమగు మృష్టాన్నమును పరమ సుఖముగా భుజింపవలయును. తరువాత వివిధములగు గీతవాద్యములను, పుణ్యపురుషుల కథలను భక్తిశ్రద్ధలతో చక్కగా వినవలయును. ఇట్లు పగలంతయు కాలము గడపి, ఆ రాత్రియందు భార్యతో సంతోషయుక్తుడై సుఖముగ విహరింపవలయును. ఈ విధముగా సంవత్సరాది దినంబును గడిపిన ప్రతిమానవునకును నావత్సరమంతయు లాభప్రదంబుగాను, సౌఖ్యప్రదంబుగాను నుండును.

—♦ వర్షఫలజ్ఞానప్రాశస్త్యమ్ ♦—

అత్రిసంహితాయాం :—

శ్లో॥ యేనబ్రహ్మయురారభ్య శ్రూయతేవర్షజం ఫలం
బ్రహ్మైవభూయస్సశ్రీమాన్ దీర్ఘాయుస్స్యాన్నసంశయః॥

అపిచ గ్రంథాంతరే :—

శ్లో॥ సాంగోపాంగం వత్సరస్య బ్రహ్మణోజన్మతః ఫలం।
యేశృణ్వంతి క్రతుఫలం లభన్తే తేనసంశయః॥

సకలచరాచర సృష్టికర్తయైన బ్రహ్మదేవుని జననము మొదలు వర్తమాన సంవత్సరము వఱకునుగల సంవత్సరఫలమును సమగ్రముగా భక్తిశ్రద్ధలతో వినువారు బ్రహ్మత్వసిద్ధిని బడయుదురు. మఱియు ఐశ్వర్యవంతులు, దీర్ఘాయుష్మంతులు, యజ్ఞాది వివిధ పుణ్యకర్మల నొనర్చిన పుణ్యఫలమును బడయువారు నగుదురు.

—♦ బ్రహ్మాఽయుః ప్రమాణమ్ ♦—

శ్లో॥ చతుర్యుగసహస్రాణి బ్రహ్మణోదినముచ్యతే।
నిజేనైవతుమానేన ఆయుర్వర్షశతంస్మృతం॥

కృత త్రేత ద్వాపర కలియుగములనెడు నాల్గు యుగములును వెయ్యిపర్యాయములు జరుగునెడల బ్రహ్మదేవునకొక దినమగును. ఇట్టి మానముచే అనగా బ్రహ్మదేవుని స్వీయమానముచే బ్రహ్మదేవునకు నూఱుసంవత్సరములు పరమాయుర్దాయమగును.

—♦ బ్రహ్మవయోనిర్ణయమ్ ♦—

బ్రహ్మసిద్ధాన్తే :—

శ్లో॥ తీక్ష్ణసూచ్యాబ్జపుష్పస్య దళవేధస్త్రుటిర్భవేత్।
తచ్ఛతంలవఇత్యుక్తస్త్రింశత్తునిమేషకః॥
నిమేషైస్సప్తవింశత్యా కాలోగుర్వక్షరస్యచ।
దశగుర్వక్షరోచ్చారకాలః ప్రాణోఽభిధీయతే।
షడ్భిఃప్రాణైర్వినాడీస్యాత్తత్షష్ట్యానాడికాస్మృతా॥

ఇత్యారభ్య

. నకాల నియమో స్తీహబ్రహ్మణఃపరమాత్మనః॥. ఇత్యన్తమ్. అనేన సౌరమానేన బ్రహ్మణ స్త్రుటికాల ప్రమాణమాసాదిః ౫-౨౭-౪౬-౪౦ లవకాల ప్రమాణవర్షాదిః ౪౯-౪-౨౭-౪౬-౪౦ నిమేషకాల ప్రమాణవర్షాదిః ౧,౪౮౧-౫-౨౩-౨౦ గుర్వక్షర కాలప్రమాణవర్షాః ౪౦,౦౦౦ ప్రాణకాల ప్రమాణవర్షాః ౪,౦౦,౦౦౦ విఘటికా ప్రమాణవర్షాః ౨౪,౦౦,౦౦౦ ఘటికా ప్రమాణవర్షాః ౧౪,౪౦,౦౦,౦౦౦ దిన ప్రమాణవర్షాః ౪౩౨,౦౦,౦౦,౦౦౦ అహోరాత్ర ప్రమాణవర్షాః ౮౬౪,౦౦,౦౦,౦౦౦ మాసప్రమాణ వర్షాః ౨౫౯౨౦,౦౦,౦౦,౦౦౦ ఋతుప్రమాణవత్సరాః ౫౧౮౪౦,౦౦,౦౦,౦౦౦ అయన ప్రమాణ వత్సరాః ౧౫౫౫౨౦,౦౦,౦౦,౦౦౦ సంవత్సర ప్రమాణ వత్సరాః ౩౧౧౦౪౦,౦౦,౦౦,౦౦౦ వర్ష శత ప్రమాణ వత్సరాః ౩౧౧౦౪౦౦౦,౦౦,౦౦,౦౦౦ అయమేవబ్రహ్మణః పరమాయుర్భవతీతిశివమ్.

—♦ అథాఽదౌబ్రహ్మధ్యాన కాలాదికమ్ ♦—

ఉక్తంచ కాలశక్తి విలాసే :—

శ్లో॥ పూర్వకల్పాన్త రాత్ర్యాంతు గతాయాంసుప్తఉత్థితః।
ఇతికర్తవ్యతాముఢో బ్రహ్మభూత్తమసావృతః।
తదానీంతు పరాశక్తిం చిద్రూపాం హృదిసంస్మరన్।
సమాధింకృతవాన్బ్రహ్మ కంచిత్కాలంతు నిష్క్రియః॥

శృతిశైలాగ్రి షడ్బాణనిధి రా త్రీందువత్సరాః
ద్వ్యామాసా శివసాస్సప్త దశాస్స్య స్సౌరమానతః ॥

ఇత్యుక్తత్వాన్మత్స్యసృజః సృష్టికాలాత్పూర్వమాదౌ సమాధిస్థిత సౌరవత్సరాః ౧౮౯,౫౬,౪౪౮ మాసాః ౭ దినాని ౧౪

అపిచ తత్రైవ :—

శ్లో॥ చిచ్ఛక్తేర్జగదీశాయాః ప్రసాద
సమాప్త సకలధీప్రజ్ఞః ।
అంతస్థ్యశక్తస్సమాధిస్సృష్టి
క్రీడాసముద్యతస్సోఽభూత్ ॥

శ్లో॥ అనుష్ఠాస్యకర్తవ్యం విమృశ్య నిజాంతరే ।
కంచిత్కాలం తథాబ్రాహ్మ్యాంతస్సృష్టి రియంస్మృతా ॥
సౌరమానేనబాణాక్షి కేత్రాశ్వ గగనేందవః ।
వత్సరానవమాసాశ్చ దినాన్యాహుస్త్రయోదశ ॥

ఇత్యుక్తత్వాత్తస్య పరమేష్ఠినస్సమాధేరనంతర మంతస్సృష్టి విమర్శక సౌరవత్సరాః ౧౦౪,౭౭౫ మాసాః ౯ దినాని ౧౩ అనయోర్మేళనే సృష్టికాలాత్ప్రాగ్బ్రహ్మణోధ్యానస్థిత సౌరవత్సరాధవేయురితి-తథాచ తత్రైవ సత్యానందనాథచరణాః

శ్లో॥ గగన నభశ్శూన్య చతు
రంగగగనగిరీందువత్సరాస్సౌరాః।

ప్రవదన్తి జ్యోతిషకాః
బ్రహ్మజ్ఞానే వినిర్గతాద్భేతి

ఏతేనాద్యతన బ్రహ్మణ స్సృష్టేః పూర్వంధ్యానగత సౌరవత్సరాః ౧,౭౦,౬౪,౦౦౦.

——♦ బ్రహ్మణ స్తత్కాల వయోనిర్ణయః ♦——

స్వస్తిశ్రీమద్బ్రహ్మకల్పేందు వశిష్ఠ రోమక పులస్త్యా ద్యగ్ర్యాద్యష్ట సిద్ధాంతమధ్యే శ్రీమత్సూర్య సిద్ధాంతమతేన సమస్తప్రపంచ సృష్టిస్థితి సంహార తిరోధానానుగ్రహ కారిణ్యా శ్చిద్రూపాయాః పరాశక్తే రాజ్ఞయా ప్రవర్తమానస్య జగదుత్పత్తిస్థితిలయకారణస్య నారాయణస్య నాభికమలోద్భవ స్యాద్యతన బ్రహ్మణః బ్రాహ్మమానేన పరమాయు ర్వర్ష శతమితి సర్వేషాంసువిదితమేవ. తత్ర పంచాశదబ్దాత్మకం పరార్ధ స్యాయుషోర్ధంజాతమ్. అథోత్తర పంచాశదబ్దాత్మకే ద్వితీయ పరార్ధే ప్రథమ సంవత్సరస్య ప్రథమమాసే ప్రథమపక్షే ప్రథమదివసే త్రయోదశ ఘటికాద్విచత్వారింశ త్పలానిగతాని. బ్రహ్మణస్సృష్ట్యాదిగతసౌర వత్సరాః ౧౯౫,౫౮,౮౫,౦౬౧ ఏతేన సంప్రత్యద్యతన బ్రహ్మణ స్సౌర మానేన వయోగతవత్సరాః ౧౫౫౨౧౯౭౪,౭౯,౪౯,౦౬౧.

——♦ తత్రచతుర్దశమనవః ♦——

అత్రవ్యాసే నోక్తం విరించి దినమధ్యే చతుర్దశ మనవఇతి. తన్నామానితు:—1. స్వాయంభువః 2. స్వారోచిషః 3. ఉత్తమః 4. తామసః 5. రైవతః 6. చాక్షుషః 7. వైవస్వతః 8. సావర్ణిః 9. దక్షసావర్ణిః 10 బ్రహ్మసావర్ణిః 11 ధర్మసావర్ణిః 12. రుద్రసావర్ణిః 13. దేవసావర్ణిః

14. ఇంద్రసావర్ణిరితి. ఏతేషాం చతుర్దశమనూనామింద్రస్య సప్తర్షీణా మపిస్వమానేన ఆయుర్వర్ష శతమేవ. తథాచ సూర్యసిద్ధాన్తే:—

శ్లో॥ యుగానాం సప్తతిస్సైకా మన్వంతర మిహోచ్యతే॥
కృతాబ్దసంఖ్యాతస్యాన్తే సంధిః ప్రోక్తోజలప్లవః॥ ఇతి.

ఏతేష్వైకైకస్య మనోరింద్రస్య సప్తర్షీణామపిపరమాయుః ప్రమాణ సౌరవత్సరాః ౩౦,౬౭ ౨౦, ౨౦ మనుసంధికాల ప్రమాణ సౌర వత్సరాః ౧౭,౨౮,౦౦౦.

—♦ మన్విం్రదసప్తర్షీణాపినయోనిర్ణయః ♦—

శ్లో॥ సప్తర్షీంద్రమనూనాంచ ఘటికాకాలసంభవాః।
ద్వ్యబ్ధీందవోవత్సరాస్స్యుర్బ్రహ్మవద్గణయేత్పరం
పరమాయుషిహైతేషాం యుగానామేకసప్తతిః॥ ఇతి.

ఏతేనమన్వింద్ర సప్తర్షీణాంఘటికా ప్రమాణ సౌరవత్సరాః ౧౪౨ దినప్రమాణ సౌరవత్సరాః ౪౨౬౦ అహోరాత్ర ప్రమాణ సౌర వత్సరాః ౮,౫౨౦ మాసప్రమాణ సౌరవత్సరాః ౨,౫౫,౬౦౦ ఋతు ప్రమాణ సౌరవత్సరాః ౫,౧౧,౨౦౦ అయనప్రమాణ సౌరవత్సరాః ౧౫,౩౩,౬౦౦ సంవత్సర ప్రమాణ సౌరవత్సరాః ౩౦,౬౭,౨౦౦ పరమాయుః ప్రమాణసౌరవత్సరాః ౩౦, ౬౭, ౨౦,౦౦౦.

—♦ మనోస్తత్కాలవయోనిర్ణయః ♦—

శ్లో॥ కల్పాదస్మాచ్చ మనవష్షడతీతాః స్ససంధయః।
వైవస్వతస్య చమనోర్యుగానాం త్రిఘనోగతః॥ ఇతి.

ఏతేష్వైతేన చతుర్దశ మనుషు స్వాయంభువాద్యా ష్షణ్మనవో వ్యతీతాః. సంప్రతి సప్తమస్య వైవస్వతమనో ర్వ్యయోగిత సౌరవత్సరాః ౧౨,౦౫,౩౩,౦౬౧.

బ్రహ్మదేవునిసృష్టి ప్రారంభము మొదలు ఇప్పటివఱకు స్వాయం భువ స్వారోచిష ఉత్తమ తామసరైవతచాక్షుషములను నాఱు మన్వంత రములు సంధులతోగూడ గతించినవి. ఇప్పుడు వైవస్వతునను నేడవ మన్వంతరము జరుగుచున్నది. ఒక్కొక్క మన్వంతరమునకు ౭౧ మహా యుగములు. అందిప్పటికి ఇరువదియేడు మహాయుగములు గతించినవి. ఇప్పుడు ఇరువది యెనిమిదవ మహాయుగము జరుగుచున్నది.

—♦ మహాయుగ వివరణము ♦—

శ్లో॥ షట్పష్టష్ట్యాచ గుణితాపునష్షష్ట్యాచనిఘ్నితా।
వస్వబ్ధియమైర్నిత్యం క్రమాద్యుగ చతుష్టయం॥ ఇతి.

తా. కృతయుగము ౧౭, ౨౮, ౦౦౦ సంవత్సరములు. త్రేతా యుగము ౧౨,౯౬,౦౦౦ సం॥రములు. ద్వాపరయుగము ౮,౬౪,౦౦౦ సం॥రములు. కలియుగము ౪,౩౨,౦౦౦ సం॥రములు. ఈ నాల్గును కలిపిన నొక మహాయుగమగును. మహాయుగ ప్రమాణము ౪౩,౨౦,౦౦౦ సం॥ రములు.

—♦ 1. కృతయుగ వ్యవస్థ ♦—

శ్లో॥ కార్తికే శుక్లపక్షేచ నవమ్యాం జ్ఞేచవిష్ణు భే।
ధృతియోగేచ మధ్యాహ్నే కృతాంగ్ఘేస్స్యాత్ప్రవర్తనం॥

అనగా ఇప్పటికి 38,93,061 సం॥రములకు పూర్వము కార్తిక శుక్ల నవమీ బుధవారమున శ్రవణా నక్షత్రములో ధృతి యోగమందు మధ్యాహ్న సమయమున కృతయుగ ముత్పన్నమై ౧౭,౨౮,౦౦౦ సంవత్సరములుండెను. అంగు శ్రీ విష్ణుభగవానుడు 1. మత్స్య 2. కూర్మ 3. వరాహ 4. నరసింహ యను నాల్గవతారములను ధరించెను.

శ్లో॥ హరిశ్చంద్ర నలోరాజా పురుకుత్సః పురూరవాః ।
సగరః కార్త్యవీర్యశ్చషడైతే చక్రవర్తినః॥ ఇతి.

—♦ 2. త్రేతాయుగ వ్యవస్థ ♦—

శ్లో॥ వైశాఖశుక్లపక్షేచ తృతీయాయాం గురోర్దినే ।
ధాతృభేన్నృతి యోగేచ త్రేతాంగ్రఘే స్యాత్ప్రవర్తనం॥

తరువాత అనగా నిప్పటికి 21,65,061 సంవత్సరములకు పూర్వము వైశాఖ శుక్ల తదియా గురువారమున రోహిణీ నక్షత్రములో ధృతియోగమునందు త్రేతాయుగముత్పన్నమై ౧౨,౯౬,౦౦౦ సం॥రములుండెను. అందు శ్రీ విష్ణుభగవానుడు 1. వామన 2. పరశురామ 3. శ్రీరామచంద్ర యను మూడవతారములను ధరించెను.

శ్లో॥ మాంధాతాచదిలీపశ్చ రఘునాథ జయస్తథా ।
దశరథోరామచంద్రో త్రేతాయయాం చక్రవర్తినః॥ ఇతి.

—♦ 3. ద్వాపరయుగ వ్యవస్థ ♦—

అనంతరమున అనగా నిప్పటికి 8,69,061 సం॥రములకు పూర్వము మాఘ బహుళ అమావాస్యా శుక్రవారమున ధనిష్ఠా నక్షత్రములో వరీయాన్యోగమందు రాత్రికాలమందు ద్వాపరయుగ ముత్పన్నమై ౮,౬౪,౦౦౦ సం॥రములుండెను. అంగు శ్రీ విష్ణుభగవానుడు కృష్ణావతారమును ధరించెను.

శ్లో॥ యయాతి నహుషశ్చైవ దుష్యంతు శ్శంతు పావనః।
పాండుయుధిష్ఠిరశ్చైవ ద్వాపరే చక్రవర్తినః॥ ఇతి.

—♦ 4. కలియుగవ్యవస్థ ♦—

శ్లో॥ భాద్రకృష్ణ త్రయోదశ్యాం రవివారే చ సార్పభే।
వ్యతీపాతేఽర్ధ రాత్రౌచ కలేః పాదప్రవర్తనం॥

అటుపైన అనగా నిప్పటికి 5,061 సం॥రములకు పూర్వము భాద్రపద బహుళ త్రయోదశీ ఆదిత్యవారమున ఆశ్లేషా నక్షత్రములో వ్యతీపాతయోగమందు నిశీధి (అర్ధరాత్రి) సమయమున కలియుగము ప్రారంభించినది. ఈ కలియుగము ౪,౩౨,౦౦౦ సం॥రములుండును. ఇందు శ్రీ విష్ణు భగవానునకు 1. బుద్ధ 2. కల్కి అను రెండవతారములు గలవు అందు బుద్ధావతారము నితఃపూర్వమే ధరించియుండెను. ఇక శంభల దేశమున గౌడబ్రాహ్మణ గృహమందు విష్ణుభగవానుడు కల్క్యవతారమును ధరించవలసియున్నది.

—♦ కలి స్వరూపము ♦—

శ్లో॥ పిశాచ వదనః క్రూరః కలిశ్చకలహప్రియః!
వామహస్తే ధృతశ్శిశ్నో దక్షే జిహ్వాంచనృత్యతి॥

శక కర్తారః

వైవస్వతమన్వంతరేఽ ద్యతనాష్టావింశతితమే మహాయుగే కృత త్రేతద్వాపరాఖ్యా స్త్రయోయుగావ్యతీతాః. సాంప్రతం కలినామ కం చతుర్థంయుగమ్. తత్ర

శ్లో॥ యుధిష్ఠిరో విక్రమశాలివాహనౌ
తతోనృపస్స్యాద్విజయాభినందనః।
తతస్తు నాగార్జున భూపతిః కలౌ
కల్కిష్షడేతే శకకారకాః స్మృతాః॥

ఇత్యుక్తత్వాదస్మిన్ కలియుగే యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభినందన, నాగార్జున, కల్కిభూపతి నామానష్షట్ కర్తారోభవంతి.

ఆదావింద్రప్రస్థే యుధిష్ఠిరః ప్రథమస్తస్యశకః ౩౦౪౪ వర్షాణి. ద్వితీయ ఉజ్జయిన్యాంవిక్రమస్తస్యశకః౧౩౫వర్షాణి. తృతీయః ప్రతిష్ఠానగరే శాలివాహనస్తస్యశకః ౧౮,౦౦౦ వర్షాణి. చతుర్థోవైతరిణ్యాం సింధుసంగమే విజయాభినందనస్తస్యశకః ౧౦,౦౦౦ వర్షాణి. పంచమోగౌడదేశేధారా తీర్థే నాగార్జునస్తస్య శకః ౪,౦౦,౦౦౦ వర్షాణి. షష్ఠఃకరవీరపత్తనే సమ్మలదేశే కల్క్యవతారస్తస్యశకః ౮౨౧ వర్షాణి. ఏవం షట్ఛకకర్తారః. తతఃకలియుగసమాప్తి రేకోనత్రింశన్మహాయుగారంభశ్చ భవతీతిశివమ్॥.

సంవత్సర నిర్ణయము

ఇదానీంతనవత్సరస్య సృష్టికాలాత్ప్రాగద్యతన బ్రహ్మణోధ్యానగత సౌరవత్సరాః౧౭౦,౬౪,౦౦౦ సృష్ట్యాది గతసౌరవత్సరాః౧౯౫,౫౮,౮౫,౦౬౧కల్యాది గత సౌరవత్సరాః ౫౦౬౧ శ్రీమన్నృపతి వీర విక్రమాదిత్య సార్వభౌమరాజ్యసమయాదతీత సౌరవత్సరాః ౨౦౧౭ శ్రీమన్నృపతి సార్వభౌమ చక్రచూడామణి శూరత్వోణీ గణాకర్షణ నిర్మలీకృత రాజాధిరాజ శ్రీమన్నృప శాలివాహనశకే గతసౌరాబ్దాః ౧౮౮౨ Standardised Indian Solar years. ఇమేఏవ భారతప్రభుత్వాజ్ఞయా పంచాంగ సంస్కరణ సంఘ నిర్ణీతాబ్దాః. The Government of India in their press note dated 23rd Oct 1956 have declared that the new uniform Calender, as recommended by the Calender Reform Committee, will be introduced throughout India, with effect from 22nd March 1957. Which would be the 1st of Chaitra 1879 Saka era. భారత స్వాతంత్ర్యశకాబ్దాః ౧౨-౧౩. ఆంగ్లవత్సరాః 1960-61. ఫసలీ వత్సరాః ౧౩౬౯-౭౦. హిజరీవత్సరాః ౧౩౮౦-౮౧ కేరల (కొల్లం) వత్సరాః ౧౧౩౬-౩౭. దాక్షిణాత్యశకాబ్దాః ౧౮౮౨-౮౩. వంగదేశీయ శకః ౧౩౬౭-౬౮ బుద్ధనిర్యాణాబ్దాః ౨౫౦౪ మహావీర నిర్యాణాబ్దాః ౨౪౮౭ శ్రీమజ్జగద్గురు శ్రీ శంకర భగవత్పాద పూజ్యావతారాబ్దాః ౨౦౩౨ శ్రీమద్రామానుజ పూజ్యావతారాబ్దాః ౯౪౫ శ్రీమన్మధ్వాచార్య పూజ్యావతారాబ్దాః ౮౪౨

—: స్వదేశనిరూపణమ్ :—

అథ ఆంధ్రప్రదేశే ఉస్మిన్ పశ్చిమగోదావరి మండల ప్రధాన పత్తనాభిభూత హేలాపురీ (ఏలూరు) నగర్యాః.

శ్లో॥ యాల్లంకోజ్జయినీ పురోపరి కురుక్షేత్రాది దేశాన్ స్పృశ
తూన్సత్రం మేరుగతం బుధైర్నిగదితం సామధ్యరేఖాభువః॥

ఇత్యుక్త భూమధ్యరేఖాతః ప్రాగ్దేశాంతర వినాడ్యః ౫౫ (నిమేషాః 22) ఉత్తరాక్షాంశాః ౧౬-౪3 ప్రాగ్రేఖాంశాః ౫-౨౬ (గ్రీన్ విచ్ పత్తనాత్ప్రాగ్రేఖాంశాః ౮౧-౯.

—: నిరక్షదేశీయసాయనరాశి ప్రమాణములు :—

మేషము	౪-౩౯	తుల	౪-౩౯
వృషభము	౪-౫౯	వృశ్చికము	౪-౫౯
మిథునము	౫-౨౨	ధనుస్సు	౫-౨౨
కర్కాటకము	౫-౨౨	మకరము	౫-౨౨
సింహము	౪-౫౯	కుంభము	౪-౫౯
కన్య	౪-౩౯	మీనము	౪-౩౯

ఇవి దశమ లగ్నానయనమున కావశ్యకములు.

అయనాంశాః ౨౩-౧౭-౪-౫ గతిః ౫౦-౨౫

చైత్రపక్షాయనాంశాః ౨౩-౧౭-౧౨.

—: నిరయనరాశి ప్రమాణములు :—

(ఏలూరునకు)

మేషము	౪-౨౨	తుల	౫-౨౪
వృషభము	౫-౧	వృశ్చికము	౫-౩౫
మిథునము	౫-౨౧	ధనుస్సు	౫-౧౭
కర్కాటకము	౫-౩౦	మకరము	౪-౩౯
సింహము	౫-౧౮	కుంభము	౪-౭
కన్య	౫-౧౩	మీనము	౪-౧

—♦ అబ్దారంభ నిరూపణమ్ ♦—

భారతదేశే సర్వత్ర లోకవ్యవహారార్థం భారతప్రభుత్వ నిర్ణీత శాలివాహన శకాబ్దో Standardised Indian Solar year గ్రాహ్యః భారతీయ మానవశాదయం ౧౮౮౨ సంఖ్యాకోవత్సరః. చాంద్రమాన వికారి సం॥ర ఫాల్గుణ కృష్ణ౯ (21-3-1960) సోమవాసరే భారతప్రభుత్వ నిర్ణీత శాలివాహన శకవత్సరారంభః.

ఆంధ్రప్రదేశే ఉస్మిన్ చాంద్రమానాబ్దో గ్రాహ్యః. చాంద్రమానవశాదయం శార్వరినామ సంవత్సరః-చైత్రశుక్లప్రతిపది(28-3-1960) సోమవాసరే శార్వరివత్సరారంభః.

శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః। సౌరమాన వశాదయమపి శార్వరినామసంవత్సరః - చాంద్రమాన చైత్రకృష్ణ ౨

సౌమ్యవాసరే వత్సరారంభః - చాంద్రమాన సౌరమానాభ్యామయం శార్వరినామసంవత్సరః.

సింధ్వస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః। బార్హస్పత్యమానవశాదయంప్రమాది నామసంవత్సరః। అపిచసర్వత్ర ఫల ప్రవర్తనార్థం గురుదయాబ్దో గ్రాహ్యః। గురూదయ వశాదయ మాషాఢాబ్దః.

సంవత్సరాధీశ నిర్ణయము

శ్లో॥ ఆనందాదిర్బ్రవేద్బ్రహ్మా భవాశిర్విష్ణురేవచ।
జయాదిశ్శంకరః ప్రోక్తః సృష్టిపాలన నాశకాః॥

ఈశార్వరివత్సరము జయాదివింశతివత్సరాంతర్గత మగుటచే నీ వత్సరమునకు శంకరుడధిపతి యగుచున్నాడు.

సంవత్సర ఫలము

చాంద్రాబ్దఫలము :-

శ్లో॥ శార్వరిశరధిభాతి మేదినీ పూర్ణ సస్య జనబృందసంకులాః।
అధ్వరోత్సుక ధరామర పూరా ధర్మ మార్గరత భూపతులాచ॥

ఈ చాంద్రవత్సరమున సకలసస్యముల చేతను, జనసమూహము చేతను, యజ్ఞకర్మ నిరతులగు భూసురుల చేతను, ధర్మాసక్తిగల ప్రభువుల చేతను భూమి ప్రకాశించుచుండును.

సౌరాబ్దఫలము :—

శ్లో॥ శార్వరీవత్సరే సర్వసస్యవృద్ధి రనుత్తమా।
రాజానో విలయంయాంతి పరస్పర జయేచ్ఛయా॥

ఈ సౌర వత్సరమున సర్వసస్యములు చక్కగ ఫలించి వృద్ధి నొందును. భూపాలకులు పరస్పరము విజయకాంక్షులై నాశనము నొందుదురు.

బార్హస్పత్యాబ్ద ఫలమ్ :—

శ్లో॥ ప్రమాద్యబ్దేభవంత్యస్మిన్మధ్య సస్యార్ఘవృష్టయః।
ప్రజాఃకథంచిజ్జీవంతి సమాత్సర్యాః క్షితీశ్వరాః॥

ఈ బార్హస్పత్యవత్సరమున సస్యములు, ధరలు, వర్షములు మధ్యమములు. ప్రజలు కష్టముతో జీవింతురు. ప్రభువులు మాత్సర్యము గలిగియుందురు.

గురూదయాబ్ద ఫలము :—

శ్లో॥ ఆషాఢే జాయన్తి సస్యాని క్వచిదవృష్టి రన్యత్ర।
యోగక్షేమం మధ్యం వ్యగ్రాశ్చ భవంతి భూపాలాః॥

ఈ గురూదయాబ్దమున అచ్చటచ్చట సస్యము, వర్షము వృద్ధిక్షయముల నొందును. అనగా కొంత ప్రదేశమున సస్యము చక్కగా ఫలించుటయు, కొన్నిప్రాంతములలో ఫలింపక పోవుటయు కొంత ప్రదేశములలో వర్షాధిక్యమును, కొన్నిచోట్ల వర్షాభావమును గలుగును. ప్రజా

నీకమునకు యోగక్షేమములు మధ్యమముగా నుండును. భూపాలకులు యుద్ధకరణోద్యుక్తులగుదురు.

శ్లో॥ యుగంస్యాత్పంచభిః శైర్యుగాని ద్వాదశైవతే॥

ఇత్యాది నారదోక్తేః ప్రభవాదిష్వయాతేషు షష్టిసంవత్సరేషు పంచవత్స రాత్మకాని ద్వాదశ యుగాని భవన్తి! తేషుపిత్రుదేవతాకం సప్తమంయుగ మద్యవర్తతే. యుగేఽస్మిన్ సంవత్సర పరివత్సరే డావత్సరాను వత్సరే ద్వత్సరాణాం పంచానామంతరే ప్రజాపతి దేవతాకోయ మనువత్సర నామా శార్వరి నామసంవత్సరః. అస్మిన్ ధాన్యదానం విశేషతఃకర్తవ్యం. తదుక్తం విష్ణుధర్మోత్తరే.

శ్లో॥ "అనుపూర్వ్వే వత్సరేతు ధాన్యధానంమహా ఫలం॥ ఇతి.

యుగఫలంతు "చత్వారి మధ్యానిచ మధ్యమానీ" తి బృహత్సం హితాయాముక్తం, సంవత్సర ఫలంతు "పశ్చాజ్జలంముంచతియచ్చతుర్థం" "కించ చతుర్థోదుర్భిక్షాయ" ఇత్యాది. బార్హస్పత్యమానేన ప్రమాది సంవ త్సరస్య ఫలముక్తం వరాహసంహితాయాం.

శ్లో॥ అలసస్తుజనః ప్రమాది సంజ్ఞే డమరం రక్తకపుష్పబీజ నాశః" ఇతి॥

శ్లో॥ యే చైత్రశుక్లప్రతిపత్తి థఫలం। శృణ్వన్తిభక్త్యాప్రతివార్షికంనరాః।
దుఃఖరోగాది దరిద్రవర్జితా।నందంతిలోకే ధనధాన్య సంకులాః॥

ఇతిశమ్.



రాజాదిక నిర్ణయము

శ్లో॥ చైత్రాది మేషహరి కర్కట చాపయుగ్మ
రౌద్రర్క్ష తౌళి మకరేషుచ వాసరేశాః।
రాజాచమంత్రి భటనాయక సస్యనాథ
ధాన్యార్ఘ మేఘ రస నీరసపాః క్రమేణ॥

అనగా చైత్రశుక్ల ప్రతిపత్ప్రవేశ వారాధిపతి రాజును, మేష సంక్రమణ ప్రవేశ వారాధిపతి మంత్రియు, సింహసంక్రమణ ప్రవేశ వారాధిపతి సైన్యాధీశుడును, కర్కాటక సంక్రమణ ప్రవేశవారాధిపతి సస్యాధీశుడును, ధనుస్సంక్రమణ ప్రవేశ వారాధిపతి ధాన్యాధీశుడును, మిథున సంక్రమణ ప్రవేశ వారాధిపతి అర్ఘాధిపతియు, ఆర్ద్రాప్రవేశ సమయ వారాధిపతి మేఘాధిపతియు, తులాసంక్రమణ ప్రవేశ వారాధి పతి రసాధిపతియు, మకరసంక్రమణ ప్రవేశవారేశుడు నీరసాధి పతియు నగుదురు.

ఐతే ఇచ్చట మేషసంక్రమణ ప్రవేశవారాధిపతి మంత్రియగునని చెప్పబడినదిగదా! చాంద్రవత్సరాది మొదలు మేషసంక్రమణ ప్రవేశము వఱకును మధ్యలో కొన్నిదినములున్నవిగదా! ఆ దినములకు మంత్రి యెవరు? మేషసంక్రమణ ప్రవేశదినమున గాని మంత్రిత్వ ప్రవేశకాల మేర్పడనప్పుడు చాంద్రవత్సరాది మొదలు మేషసంక్రమణ ప్రవేశ కాలమువఱకును గల కాలమునకు మంత్రిగా నెవరుందురు? మంత్రిత్వము లభింపనప్పుడు చాంద్రవత్సరాది మొదలు మేషసంక్రమణ ప్రవేశదినము

వఱకు మంత్రిత్వ మెవరికుండును? గతవత్సరములోనున్న మంత్రియే చాంద్రవత్సరాది మొదలు మేషసంక్రమణ ప్రవేశదినమువఱకు మంత్రిగా నుండునా? లేక చాంద్రవత్సరాది దినమున గతచాంద్ర వత్సరమందున్న మంత్రికి మంత్రిత్వము భంగముగలుగునా? గలిగినయెడల మంత్రిలేకుండ గన మంత్రికృత్యములను వర్షాధిపతి (రాజు) నిర్వహించునా? మఱియు సింహసంక్రమణ ప్రవేశవారాధిపతి సైన్యాధీశుడని చెప్పబడియున్నది గదా! చాంద్రవత్సరాది మొదలు సింహసంక్రమణ ప్రవేశదినము వఱకును రమారమి నాల్గుమాసములుపైగా నుండునుగదా? ఆకాలమునకు సైన్యాధిపతియెవరు? సింహసంక్రమణ ప్రవేశదినమునగాని సైన్యాధీశత్వ ప్రవేశకాలము సంభవింపనప్పుడు చాంద్రవత్సరాది మొదలు సింహ సంక్రమణ ప్రవేశకాలము వఱకునుగల కాలమునకు సైన్యాధీశుడుగా నెవరుందురు? సైన్యాధిపత్యమునందనప్పుడు చాంద్రవత్సరాది మొదలు సింహ సంక్రమణ ప్రవేశదినమువఱకు సైన్యాధీశత్వ మెవ్వరికుండును? గత సంవత్సరములోనున్న సైన్యాధిపతియే చాంద్రసంవత్సరాది మొదలు సింహసంక్రమణ ప్రవేశదినమువఱకు సైన్యాధిపతిగానుండునా? లేక చాంద్రవత్సరాదిదినమున గత చాంద్రవత్సరములోనున్న సైన్యాధిపతికి భంగము గలుగునా? కలుగుచో సైన్యాధీశుడు లేకుండగనే సైన్యాధీశ కర్తవ్యములనుగూడ రాజొక్కడే నిర్వహించునా? ఇటులనే మిగిలిన సస్యాధిప, ధాన్యాధిపాదులకును తత్తదాధిపత్యారంభ కాలములను వేర్వేరుగ చెప్పియున్నందున ఈ రాజాది నవనాయకనిర్ణయములో పెక్కు భేదాభిప్రాయములు, సంశయములు గలిగి పరిశోధించి పరిశీలింపగా ఈ రాజాది నాయకులకు ఆధిపత్యారంభ కాలములు ప్రతిపాదింపబడియున్నవిగాని విరామకాలము లెచ్చటను ప్రతిపాదింపబడియుండలేదు. మఱియు చాంద్రవత్సరాది దినమున మంత్రి, సైన్యాధిపతి, సస్యాధిపతి మున్నగు నాయకులకు భంగము గలుగుననిగాని, తత్తదాధిపత్యములనుండి విరమింతురనిగాని యెచ్చటను ప్రతిపాదింపబడియుండలేదు. ఇందుచే రాజాది నవనాయకులను నిర్ణయించునప్పుడు చాంద్ర సంవత్సరాది దినమున ప్రారంభమైన రాజ్యాధికార మా రాజునకు తిరిగ చాంద్రవత్సరాది పర్యంతము యుండునని స్పష్టమగుచున్నది. ఇటులనే మేషసంక్రమణ ప్రవేశదినమున ప్రారంభమైన మంత్రిత్వాధికార మామంత్రికి మఱల మేషసంక్రమణ ప్రవేశదినమువఱకుండునని ధృవపడుచున్నది. ఇవ్విధముగనే సింహసంక్రమణ ప్రవేశదినమున ప్రారంభమైన సైన్యాధిపతిత్వ మాసేనాధీశునకు మఱల సింహసంక్రమణ ప్రవేశదినమువఱకుండునని నిశ్చయ మగుచున్నది. ఈ ప్రకారమే సస్యాధీశ - ధాన్యాధీశ - అర్ఘాధీశాదులకుగూడ తత్తన్నిర్ణీత సంక్రమణ ప్రవేశదినములందు, తత్తదాధిపత్యములు ప్రారంభమై, మఱల తత్తత్సంక్రమణ ప్రవేశదినములవఱకు తత్తదాధి పత్యములను గలిగియుందురని ధృవపడుచున్నది. గనుకనే శాస్త్రకారులీ రాజాదినాయకులకు సంభవించెడు ప్రారంభకాలములను ప్రతిపాదించుటకును, విరామకాలములను ప్రతిపాదింపకుండుటకును కారణమై యుండునని తెలియవలయును.

—♦ రాజఫలము ♦—

స్వస్తిశ్రీ సమస్తకళ్యాణభాజనస్య, శ్రౌతస్మార్త్యాద్యఖిల క్రియా

తంత్ర వ్యవహారహేతుభూతిస్య, శ్రీ శార్వరినామ సంవత్సరస్య రాజా చంద్రః.

శ్లో॥ ధారాధరాః క్ష్మామఖిలాం ప్రపూర్య
ధారాధరాం క్షేమసుఖే సుభిక్షం।
ప్రజాన్నృపాశ్చాతి సుఖాశ్చభూమౌ
గీతోత్సవాశ్చాబ్దపతౌ శశాంకే॥

తాత్ప:— భూమియందంతటను చక్కగ వర్షించును. దేశమున క్షేమము, సుఖము, సుభిక్షము గలుగును. ప్రజలు, ప్రభువులు మిక్కిలి సుఖింతురు. దేశమందంతటను గీతావాద్యాద్యుత్సవములు గలుగుచుండును.

—♦ మంత్రిఫలము ♦—

వత్సరాదిమారభ్య చైత్ర బ ౫ బుధవారము (13-4-60) పర్యంతం మంత్రీకుజః తత్ఫలం :-

శ్లో॥ పురగ్రామవనాదీని దహ్యంతే వహ్నినాభృశం।
వృష్టిర్మధ్యా భవేద్యుద్ధం మంత్రిణ్యవనిజే సతి॥

తాత్ప:—పట్టణములు, గ్రామములు, అరణ్యములు మున్నగునవి అగ్నిచే ప్రమాదము నొందుచుండును. మరియు యుద్ధభయమును, మధ్యవృష్టియు యుండును.

తతః చైత్ర బ ౫ బుధవారం (13-4-1960) ప్రభృత్యావత్సరం మంత్రీబుధః అస్యఫలం :—

శ్లో॥ వాయునాపీడితా మేఘాస్సర్వేపాపరతానరాః।
అమాత్యే సోమపుత్రేతు జాయతే మధ్యమంఫలం॥

తాత్ప:— మేఘములు వాయువుచే పీడింపబడుచుండును. ప్రజానీకమునకు పాపకర్మలయందాసక్తి తఱచుగా గలుగుచుండును. పంటలు సామాన్యముగ ఫలించును.

—♦ సేనాధీశఫలము ♦—

వత్సరాదిమారభ్య శ్రావణ బ౧౦ భౌమవార (16-8-1960) పర్యంతం సైన్యాధీశశ్చంద్రః -: అస్యఫలం :-

శ్లో॥ అతివర్షమతీవార్ఘమరోగాస్సుఖినోజనాః।
బహుక్షీరప్రదాగావశ్చంద్రే సేనాధిపేసతి॥

తాత్ప:—దేశమందంతటను వర్షములు విశేషముగనుండును. ధరలు పెరుగును. ప్రజలు రోగరహితులై సుఖింతురు. గోవులు సమృద్ధిగ క్షీరముల నిచ్చును. తతః

శ్రావణ బ ౧౦ భౌమవార (16-8-1960) ప్రభృత్యా వత్సరం మంత్రీకుజః —: అస్యఫలం :—

శ్లో॥ అంతకపీడాభువిసస్యనాశో । లోకాస్సమస్తాజ్వలితాభవన్తి ।
అత్యంతయుద్ధంక్షితిపాలకానాం।కుజేచసేనాధిపతౌధరిత్ర్యాం॥

తాత్ప:—విరోధులవలన పీడయు, సస్యహానియు, అగ్నిప్రమాదములును గలుగును. భూపాలకులు పరస్పరము యుద్ధోన్ముఖులగుదురు.

—♦ పూర్వసస్యేశఫలము ♦—

వత్సరాదిమారభ్య ఆషాఢ బ ౯ శనివార (16-8-60) పర్యంతం సస్యాధీశో గురుః అస్యపూర్వధాన్యేశ ఇతి నామాంతరమప్యస్తి.

అస్యఫలం :—

శ్లో॥ సస్యపతౌ దివిజగురౌ బహువిధసస్యార్ఘసంపూర్తిః।
టంకణ మాగధదేశే మధ్యమసస్యార్ఘవృష్టిః స్యాత్॥

తాత్ప:— బహువిధసస్య సమృద్ధియు, విశేషధరలు గలిగి యుండును. టంకణ మాగధదేశములందు మాత్రము సస్యములు, వర్షములు, ధరలు మధ్యమముగనుండును.

తతః ఆషాఢ బ ౮ శనివార (16-8-60) ప్రభృత్యావత్సరం సస్యాధీశశ్శనిః —: అస్యఫలమ్ :—

శ్లో॥ ధాన్యక్షయః కోశవిహీనతా స్యాత్
నరేశ్వరాణామతి మందవృష్టిః।
హుతాశభీతిః ప్రచురామయస్స్యాత్
సస్యాధినాథోఽర్కసుతోపి యత్ర॥

తాత్ప:—ధాన్యమునకు హాని, ప్రభువులకు ధనహీనత - స్వల్పవృష్టి - అగ్నిప్రమాదములు, రోగభీతి గలుగును.

—♦ అపరసస్యేశఫలమ్ ♦—

వత్సరాదిమారభ్య మార్గశిర బ ౧౨ గురువార (15-12-60) పర్యంతం ధాన్యేశో బుధః అయమేవ అపరసస్యేశః.

శ్లో॥ సూక్ష్మధాన్యఫలం స్వల్పంవర్షం స్యాత్ఖండమండలే।
మధ్యసస్యానిజాయంతే బుధేధాన్యాధిపేసతి॥

తాత్ప:—సన్నధాన్యములు స్వల్పముగ పండును. ఖండఖండములందు వర్షములు యెక్కువగనుండును. సర్వసస్యములకు సామాన్యవృద్ధి గలుగును.

తతః మార్గశిర బ ౧౨ గురువార (15-12-60) ప్రభృత్యావత్సరం ధాన్యేశో గురుః :-

శ్లో॥ సువృష్టిస్సర్వదేశేషు సర్వసస్యసమృద్ధయః
భవన్తిగావస్సుదుఘా గురౌధాన్యాధిపేసతి॥

తాత్ప:—సమస్తదేశములందు సువృష్టియు, సర్వసస్యసమృద్ధియు గలుగును. గోవులు చక్కగ క్షీరముల నిచ్చుచుండును.

—♦ అర్ఘాధీశఫలమ్ ♦—

వత్సరాదితః జ్యేష్ఠ బ ౯ మంగళవార (14-6-60) పర్యంత మర్ఘాధీశశ్చంద్రః.

శ్లో॥ సువృష్టి స్సర్వసస్యానా మర్ఘవృద్ధిః ప్రజాయతే।
భూపాశ్చ వేయుస్సుఖిన శ్చార్ఘాధీశేనిశాకరే॥

తాత్ప:— సువృష్టి, సర్వసస్యాభివృద్ధి, అర్ఘవృద్ధిగలుగును. భూపాలకులు సుఖముగ నుందురు.

తతః జ్యేష్ఠ బ ౯ మంగళవార (14-6-60) ప్రభృత్యావత్సర మర్ఘాధీశః కుజః

శ్లో॥ భౌమేచార్ఘపతౌస్వల్పా వృష్టిర్వాయు సమన్వితా।
క్వచిదవృష్టిః క్వచిదాన్యం ప్రజారోగ్యంక్వచిత్క్వచిత్॥

తాత్ప :— దేశమందంతటను గాలితో గూడిన స్వల్ప వర్షము యుండును. అచ్చటచ్చట వర్షాధిక్యతయు, యెక్కువ పంటలును

యుండును. కొన్ని ప్రదేశములందు ప్రజలు ఆరోగ్యవంతులుగాను, కొన్ని ప్రదేశములందు రోగవంతులుగాను యుందురు.

—♦ మేఘాధీశఫలము ♦—

వత్సరాదితః జ్యేష్ఠ కృష్ణ ౧౩ మంగళవార (21-6-60) పర్యంతం మేఘాధీశశ్చంద్రః

శ్లో॥ సువృష్టిస్సర్వ సస్యేషు ఫలితాధాన్య జాతయః।
బహుక్షీర ప్రదాగావో మేఘాధీశేనిశాకరే॥

తాత్ప:—సర్వదేశములందు చక్కగ వర్షించును. ధాన్య జాతు లన్నియు చక్కగా ఫలించును. గోవులధికముగ క్షీరములనిచ్చును.

జ్యేష్ఠ బ ౧౩ మంగళవార (21—6—60) ప్రభృత్యా వత్సరం మేఘాధీశః కుజః

శ్లో॥ అతివాయురవర్షశ్చ స్వల్పావృష్టిస్తథాభువి।
రక్త సస్యాని జాయన్తే భౌమే మేఘాధిపేసతి॥

తాత్ప :—చండవాయువు, ధరలు పెరుగుట, స్వల్పవర్షముగలుగును. యెర్రని సస్యముల కభివృద్ధిగలుగును.

—♦ రసాధీశఫలమ్ ♦—

వత్సరాదితః ఆశ్విన బ ౧౧ భానువార (16-10-60) పర్యంతం రసాధీశశ్శనిః

శ్లో॥ తిలమాషకులుత్థాది కృష్ణధాన్యాని యానిచ।
కృష్ణభూమిస్సుఫలితా మందేయదిరసాధిపే॥

తాత్ప:—నువ్వులు, మినుములు, ఉలవలు మున్నగు నల్లధాన్యములును, నల్లనిభూమియు చక్కగఫలించును.

తతః ఆశ్విన బ౧౧ భానువార (16-10-60) ప్రభృత్యావత్సరం రసాధీశస్సూర్యః.

శ్లో॥ చందనకుంకుమగుగులు ఘృతతైలేరండముఖ్యాని।
ప్రచురాణి రసాన్యతులం రసనాథే భాస్కరేసతతం॥

తాత్ప :— మంచిగంధము, కుంకుమపువ్వు, గుగ్గిలము, నెయ్యి, నూనె, ఆముదము మున్నగు రసవస్తువులు వృద్ధిగలిగియుండును.

—♦ నీరసాధీశఫలము ♦—

వత్సరాదితః పౌష బ౧౧ శుక్రవార(13-1-61) పర్యంతం నీరసాధీశో గురుః।

శ్లో॥ పూగీఫలాన్యఖిల రత్న సువర్ణధాన్య
కార్పాస చర్మకుసుమానిచ చందనంచ।
వృద్ధింయయుర్ద్విజగణాస్సుఖినోభవంతి
భూమౌచ నీరసపతౌ సురరాజ పూజ్యే॥

తాత్ప:—పోకలు, సమస్తమైన రత్నములు, బంగారము, ధాన్యములు, ప్రత్తి, చర్మములు, పుష్పములు, మంచిగంధము అభివృద్ధిగనుండి సులభముగ లభించును. ద్విజులుసుఖింతురు.

తతః పౌష బ ౧౧ శుక్రవార (13-1-61) ప్రభృత్యావత్సరం నీరసాధీశ శ్శుక్రః.

శ్లో॥ కర్పూరాగరుగంధానాం హేమముక్తాఫలాంబరాం।
వృద్ధయో ఘృణానాం యాత్రే ప్రక్రే నేనాయకే॥

తాత్ప.—కర్పూరము, అగరు, సుగంధము, బంగారము, ముత్యములు, వస్త్రములు మున్నగు వినియోగవస్తువులకు ధరలు తగ్గియుండును.

—♦ పశుపాలకాదిక నిరూపణము ♦—

అస్త్రాన్ నేగిరాత్రకపాలకస్య ఫలం:—

శ్లో॥ గోమహిషీక్షీరప్రదాయకా సర్వే గావో విశేషితాః।
సర్వసస్యసమృద్ధిస్స్యాత్ దోషాః పశునాయకే॥

తాత్ప.—గోవులు విశేషముగ క్షీరముల నిచ్చుచుండును. పశువు లన్నియు ఆరోగ్యవంతములుగ నుండును. సమస్త సస్యములు సమృద్ధిగ లభించును.

గోష్ఠాగారప్రాపకో బలరామః-అస్యఫలం:—

శ్లో॥ సువృష్టి స్సర్వసస్యానాం సర్వసస్యసమృద్ధయః।
గోష్ఠాగార ప్రాపణంతు బలరామకృతం యది॥

తాత్ప:— పశుశాలకు పశువులనంపు నధికారము బలరామునకు గలిగినందున సస్యానుకూలమగువర్షమును, సస్యములు సమృద్ధిగ నుండుటయు గలుగును.

గోపబహిష్కర్తాయమః-అస్యఫలం:—

శ్లో॥ అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ స్వల్పక్షీరం తథాగవాం।
పశుపీడా భవేద్గోష్ఠ బహిష్కర్తాయమే సతి॥

తాత్ప:—పశుశాలనుండి పశువులను వెడలగొట్టు నధికారము యమునకు గలిగియుండుటచే ధరలు హెచ్చుగనుండుటయు, అల్పవృష్టియు, గోవులు స్వల్పముగ పాలిచ్చుటయు, పశుపీడయు గలుగును.

—♦ మేఘాదిక నిర్ణయము ♦—

సంవర్తమేఘస్య ... తద్వర్షముపాదం ... ఆవర్తనామక ... ద్రోణనామకే మేఘోత్పత్తి. వాయువశము మేఘమైనందున "వాతాద్వర్షం ... ప్రవృత్తి" ... అనావృష్టియు, "సంవర్తేచోత్తరావృష్టి" అనుటచే ఉత్తరదిక్కునుండి వర్షమును, గురియును. పుష్కలావర్తమునకు వాయువ్యమున మేఘము జనించును. గనుక యీసంవత్సరమున గాలితోగూడిన వర్షములుండును. కొన్నిచోట్ల వర్షాధిక్యమును, కొన్నిచోట్ల వర్షాభావము గలుగును. అచ్చటచ్చట గాలి-దుమములు, వడగండ్లు కనిపించును. వర్షముగలిగి సస్యములకు స్వల్ప నష్టమేర్పడును.

—♦ వాయ్వాదిక నిర్ణయము ♦—

సంవహ నామకో వాయుః. చంచలానామ్నా విద్యుత్. నీచనామకం గర్జితం. క్షారనామకస్సముద్రః. పద్మకనామక శ్శేషోభూమిం వహతి. అస్యఫలం :— "సంవహేచాల్పవృష్టిస్స్యాత్" సంవహమనబడు వాయువైనందున అల్పవృష్టియు, "చంచలాతు సుభిక్షకృత్" చంచలమను మెరుపుగాన సుభిక్షమును, "సువృష్టిర్నీచనామకే" నీచమనబడు ఉరుముగాన సువృష్టియు, "క్షారోదధౌ సువృష్టిస్స్యాత్" క్షార

సముద్రతటం గాన సువృష్టియు గలుగును. శ్లో॥ పద్మకేధూమివా ౽ంతు నాగేస్యాదుత్తమం ఫలం। ప్రజానాం సుఖమత్యంత మారోగ్యం చ భవతే ధృవం॥ పద్మకమను సర్పము భూమిని మోయుచుండును గాన ప్రజలకు విశేషసుఖము, ఆరోగ్యము గలుగును. ధాన్యాదులు బాగుగా ఫలించును.

—♦ వర్ష పరిమాణాదికము ♦—

శ్లో॥ చతురాఢాగురు శుక్రేత్ర్యాఢాశ్చంద్ర సౌమ్యయోః।
ద్వ్యాఢకంతురవౌభౌమేత్వేకమాఢం శనైశ్చరే॥

ఇత్యుక్తత్వాదస్మిన్నబ్దేత్ర్యాఢక పరిమితం వర్షం. "త్ర్యాఢకేతు సుభిక్షంస్యాత్" ఈవత్సరము మూడాఢకముల వర్షమైనందున సుభిక్షము గలుగును. శ్లో॥ షష్టియోజనవిస్తీర్ణం శతయోజనమున్నతం। ఆఢకస్యప్రమాణంతు దేవమానేనగణ్యతే" ఆఢకమనగా కుంచమని అర్థము. అది దేవమానముచే నలువది యోజనముల వెడల్పును, నూరు యోజనముల పొడవు (ఎత్తు) ను గలిగియుండును. ఇట్టి కుంచములతో మూడుకుంచముల వర్షము కురియును. శ్లో॥ సప్తభాగాస్సముద్రేషు పర్వతేషు త్రయోదశ। చతుర్భాగా ధరణ్యాంస్యురేవం వర్షతిచత్రిధా॥ అందు నేడుపాళ్లు సముద్రములందు పదిపాళ్లు పర్వతములందు నాల్గుపాళ్లు భూమియందును వర్షించును.

వత్సరాది ప్రభృతి శ్రావణ శు ౧౦ మంగళవార (2-8-60) పర్యంతం వృద్ధబ్రాహ్మణ హస్తే, తత్ప్రభృతి కార్తిక శు ౧౦ శనివార (29-10-60) పర్యంతం యౌవనవయోవిశిష్ట బ్రాహ్మణహస్తే, తత్ప్రభృతి మాఘ బ ౧ బుధవార (1-2-61) పర్యంతంపునః వృద్ధబ్రాహ్మణహస్తే, తత్ప్రభృత్యావత్సరం గోపబాలకహస్తే చాఢకస్థితిః అస్యఫలం:— శ్లో॥ ఆఢకేగోపహస్తేతు సుభిక్షారోగ్యసంపదః। ఆఢకేవిప్రహస్తేతు దుర్భిక్షం సస్యనాశనం॥ కించ:—శ్లో॥ బాల్యేవృష్టి వినాశస్స్యా ద్యౌవనే వృష్టిరుత్తమా। వృద్ధహస్తేసుభిక్షంస్యా దేవంహివయసః ఫలం॥ ఇత్యాదితోగ్రాహ్యం॥

—♦ సస్యనిర్ణయము ♦—

సర్వసస్యసముదాయతః షోడశభాగేషు నవభాగాఃఫలంతి. నాయకవశాత్పూర్వ సస్యవృద్ధిర్భవతి. సస్యజాతక వశాత్పూర్వసస్యానాం మధ్యమోత్తమావృద్ధిః. శరత్సస్యానాం మధ్యమావృద్ధిరితి ప్రతిభాతి.

సర్వసస్యసముదాయమగు 16 వీసములలో 9 వీసముల పంట ఫలించును.

—♦ కందాయ ఫలములు ♦—

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్లే
౬	౧	౪	౭	౨	౫	౦	౩	౬
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౧
౧	౩	౦	౨	౪	౧	౩	౦	౨
మఘ	పూఫ	ఉఫ	హస్త	చిత్ర	స్వాతి	విశా	అనూ	జ్యేష్ఠ
౧	౪	౭	౨	౫	౦	౩	౬	౧
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦
౪	౧	౩	౦	౨	౪	౧	౩	౦

మూల	పూషా	ఉషా	శ్రవ	ధని	శత	పూభా	ఉభా	రేవ
౪	౭	౨	౫	౬	౩	౯	౧	౪
౧	౨		౧	౧	౦	౧	౨	
౨	౪	౧	౩	౦	౨	౪	౧	౩

ఒక్కొక్క కందాయము నాలుగు మాసముల ఫలమును సూచించును. అందు మొదట సున్నయున్న యెడల మొదటి నాల్గు మాసములలో రోగప్రాప్తిని, మధ్యను సున్నయున్నచో రెండవ నాల్గు మాసములయందు శత్రువుల వలన భయమును; ఆఖరున సున్నయున్నచో మూడవ నాల్గు మాసముల యందు హాని గలుగును. మూడు కందాయములయొక్కయు మొత్తము సంవత్సర ఫలమును తెలియజేయును. ఎట్లన:—కందాయ సంఖ్యలను మూటిని మొత్తముచేసి, దానిని మూటిచే భాగింపగా శేషము బేసి సంఖ్యయైన శుభఫలముగను, సరిసంఖ్యయైన సమఫలముగను, సున్నయైన నిష్ఫలమునగును.

—♦ ఆదాయ వ్యయములు ♦—

రాశి.	ఆదా.	వ్యయ.	రాశి	ఆదా	వ్యయ.
మేషము	౧౪	౨	తుల	-	౧౧
వృషభము	౮	౧౧	వృశ్చికము	౧౪	౬
మిధునము	౧		ధనుస్సు	౨	౧౧
కర్కాటకము	౫	౮	మకరము	౫	౫
సింహము	౬	౨	కుంభము	౫	౫
కన్య	౧౧	౮	మీనము	౨	౧౧

సర్వాదాయః ౫౩ సర్వవ్యయః ౪౭

—♦ రాజ పూజావమానములు ♦—

రాశి	పూజ-అవ	రాశి	పూజ-అవ
మేషము	౪-౫	తుల	౧-౭
వృషభము	౭-౫	వృశ్చికము	౪-౭
మిధునము	౬-౧	ధనుస్సు	౭-౭
కర్కాటకము	౯-౧	మకరము	౩-౩
సింహము	౨-౪	కుంభము	౯-౩
కన్య	౫-౪	మీనము	౨-[illegible]

—♦ సంవత్సర ఫలమ్ ♦—

అశ్వినీ - పుష్య - స్వాత్యా - భిజిదాం — రాజపూజ్యం
భరణీ - ఆశ్లేషా - విశాఖా - శ్రవణానాం — యుద్ధభయం
కృత్తిక - మఘా - అనూరాధా - ధనిష్ఠానాం — అలంకారప్రాప్తిః
రోహిణీ - పూర్వఫల్గునీ - జ్యేష్ఠా - శతభిషాం — గో[illegible]భయం
మృగశిర - ఉత్తరఫల్గునీ - మూలా - పూర్వాభాద్రాణాం — [illegible]వృద్ధిః
ఆర్ద్రా - హస్త - పూర్వాషాఢా - ఉత్తరాభాద్రాణాం — [illegible]లాభః
పునర్వసూ - చిత్రా - ఉత్తరాషాఢా - రేవతీనాం — సంతాపః

—♦ రాశిసంక్రమణ నిర్ణయము ♦—

శ్లో॥ యదేకరాశౌ పరిభుజ్య యార్కో
రాశ్యంతరం యాతిన భోవిభాగే।

సంక్రాంతిస్సకలః ఖలుకాలసేవ
సూచకస్తే శాస్త్రసహాస్య విజ్ఞాః||

తాత్ప:—ఖగోళమందలి రాశిచక్రమునందలి ద్వాదశ గ్రహములలో నే గ్రహమైనను ఒకరాశినుండి మరియొకరాశిని ప్రవేశించు సమయము నకు రాశి సంక్రమణము [illegible]

—♦ సాయన సూర్యరాశి సంక్రాంతులు ♦—

చైత్ర బ ౧౨ గురు	20 4-60	వృషేరవిః ౯-౨౧
వైశాఖ బ ౧౧ [illegible]	21 5-60	మిథునేరవిః ౩-౪౬
జ్యేష్ఠ బ ౧౫ మంగ	21- 6-60	కర్కాటకేరవిః ౨౪-౭
ఆషాఢ బ ౧౪ శుక్ర	22- 7-60	సింహేరవిః ౫౦-౨
భాద్రపద శు ౧ మంగ	23- 8- 0	కన్యాయాంరవిః ౮-౩
ఆశ్వయుజ శు ౩ శుక్ర	23- 9-60	తులాయాంరవిః ౧-౧౭
కార్తిక శు ౩ ఆది	23-10-60	వృశ్చికేరవిః ౨౫-౪౯
మార్గశిర శు ౪ మంగ	22-11-60	ధనుషిరవిః ౧౬-౨౬
పౌష శు ౪ బుధ	21-12-60	మకరేరవిః ౪౮-౩౬
మాఘ శు ౪ శుక్ర	20- 1-61	కుంభేరవిః ౧౪-౪౦
ఫాల్గుణ శు ౪ శని	19- 2-61	మీనేరవిః ౫౦-౩౮

—♦ నిరయన సూర్యరాశి సంక్రాంతులు ♦—

చైత్ర బ ౨ బుధ	13- 4-60	మేషేరవిః ౧౩-౧౩
వైశాఖ బ ౪ శని	14- 5-60	వృషభేరవిః ౬-౨౨
జ్యేష్ఠ బ ౬ మంగ	14- 6-60	మిథునేరవిః ౨౩-౧౮
ఆషాఢ బ ౭ శుక్ర	15- 7-60	కర్కాటకేరవిః ౫౦-౧౮
శ్రావణ బ ౧౨ మంగ	16- 8-60	సింహేరవిః ౧౧-౦
భాద్రపద బ ౧౧ శుక్ర	16- 9-60	కన్యాయాంరవిః ౧౨-౨౬
ఆశ్వయుజ బ ౧౧ ఆది	16 10 60	[illegible]
కార్తిక బ ౧౧ మంగ	15-11-60	వృశ్చికేరవిః ౨౯-౪౭
మార్గశిర బ ౧౧ గురు	15 12-60	ధనుషిరవిః ౧౫-౩౬
పౌష బ ౧౧ శుక్ర	13- 1-61	మకరేరవిః [illegible]-౪౭
మాఘ బ ౧౨ ఆది	12- 2-61	కుంభేరవిః ౧౨-౧౭
ఫాల్గుణ బ ౧౨ మంగ	11- 3-61	మీనేరవిః ౯-౨౨

—♦ నిరయనకుజరాశి సంక్రాంతులు ♦—

వైశాఖ శు ౯ సోమ	2- 5-60	మీనేకుజః ౩౨-౨
జ్యేష్ఠ బ ౨ శని	11- 6-60	మేషేకుజః ౧౬-౧౭
ఆషాఢ బ 30 శని	23- 7-60	వృషభేకుజః ౧౫-౫
భాద్రపద బ 3 గురు	8- 9-60	మిథునేకుజః ౪౭-౪౫

—♦ నిరయన బుధరాశి సంక్రాంతులు ♦—

చైత్ర శు ౧౪ ఆది	10- 4-60	మీనేబుధః ౩౭-౨౭
వైశాఖ శు ౫ ఆది	1- 5-60	మేషేబుధః ౨-౩౫
,, బ ౯ సోమ	16- 5-60	వృషభేబుధః ౪-౪౪
జ్యేష్ఠ శు ౫ సోమ	30- 5-60	మిథునేబుధః ౧౪-౫౧
,, బ ౧౧ ఆది	19- 6-60	కర్కాటకేబుధః ౪౪-౪౨

ఆషాఢ బ ౧౦ సోమ	18- 7-60	మిథునే వక్రీ బుధః ౪౪-౩౨
శ్రావణ శు ౧౨ గురు	4- 8-60	కర్కాటకే బుధః ౪౭-౨౬
భాద్రపద శు ౧ మంగ	23- 8-60	సింహే బుధః ౪౫-౩౬
,, బ ౩ గురు	8- 9-60	కన్యాయాం బుధః ౨౫-౧౨
ఆశ్వయుజ శు ౬ సోమ	26- 9-60	తులాయాం బుధః ౫౬-౫౭
కార్తిక శు ౪ సోమ	24-10-60	వృశ్చికే బుధః ౧౧-౪౬
,, శు ౧౧ ఆది	30-10-60	తులాయాం వక్రీ బుధః ౪౦-౧౪
మార్గశిర శు ౧౫ శని	3-12-60	వృశ్చికే బుధః ౭-౪౦
పౌష శు ౫ గురు	22-12-60	ధనుషి బుధః ౫౬-౪౫
,, బ ౬ మంగ	10- 1-61	మకరే బుధః ౪౪-౧౫
మాఘ శు ౧౨ శని	28- 1-61	కుంభే బుధః ౩౧-౭

—♦ నిరయన గురురాశి సంక్రాంతులు ♦—

మాఘ బ ౯ శుక్ర	10- 2-61	మకరే గురుః ౧౨-౩౩

—♦ నిరయన శుక్రరాశి సంక్రాంతులు ♦—

చైత్ర శు ౭ ఆది	3- 4-60	మీనే శుక్రః ౫౬-౪౫
వైశాఖ శు ౨ గురు	28- 4-60	మేషే శుక్రః ౨౨-౨౦
,, బ ౧౨ ఆది	22- 5-60	వృషభే శుక్రః ౪౬-౫
జ్యేష్ఠ బ ౬ గురు	16- 6-60	మిథునే శుక్రః ౧౪-౨౫
ఆషాఢ బ ౨ ఆది	10- 7-60	కర్కాటకే శుక్రః ౩౬-౩౨
శ్రావణ శు ౧౨ గురు	4- 8-60	సింహే శుక్రః ౦-౩౬
భాద్రపద శు ౬ ఆది	28- 8-60	కన్యాయాం శుక్రః ౨౧-౩౬

ఆశ్వయుజ శు ౧ బుధ	21- 9-60	తులాయాం శుక్రః ౪౫-౦
,, బ ౧౧ ఆది	16-10-60	వృశ్చికే శుక్రః ౧౩-౧౬
కార్తిక బ ౬ బుధ	9-11-60	ధనుషి శుక్రః ౪౯-౩౯
మార్గశిర బ ౧ ఆది	4-12-60	మకరే శుక్రః ౭౨-౧
పౌష శు ౧౩ శుక్ర	30-12-60	కుంభే శుక్రః ౧౪-౦
మాఘ బ ౧ గురు	26- 1-61	మీనే శుక్రః ౩౧-౪౧
ఫాల్గున శు ౧౫ గురు	2- 3-61	మేషే శుక్రః ౩౭-౨౫

—♦ నిరయన శనిరాశి సంక్రాంతులు ♦—

మాఘ బ ౧ బుధ	1- 2-61	మకరే శనిః

—♦ నిరయన రాహురాశి సంక్రాంతులు ♦—

చైత్ర బ ౧ మంగ	12-4-60	సింహే రాహుః

—♦ నిరయన కేతురాశి సంక్రాంతులు ♦—

చైత్ర బ ౧ మంగ	12- 4-60	కుంభే కేతుః

—♦ సర్వగ్రహసంక్రాన్తిషు పుణ్యకాలనిర్ణయః ♦—

ననుకేవలం సూర్యసంక్రమణ ఏవపుణ్యకాలః కింతు చంద్రాదీనాం గ్రహాణాం నక్షత్ర సంక్రమేరాశి సంక్రమేచ పుణ్యకాలోభవతి। యదాహ జైమినిః:—

శ్లో॥ నక్షత్రరాశ్యోర్రవిసంక్రమేస్యుః అర్వాక్పరత్రాపిగనేంగునాడ్యః।
పుణ్యాస్తథేందోస్త్రిధరాపలైర్యుగ్యుగైకనాడీమునిభిఃప్రభోక్తా॥

శ్లో॥ నాడ్యో[illegible] త్రస్ఫలాకుజస్య
బుధస్య త్రిప్రోమనవః ఘంటాని ।
అర్కశ్విబిసాడ్యః ఫలస్త్రయుక్తా
గురౌ పస్త్రీకేసఫలాశ్చతిస్రః॥

శ్లో॥ ద్వినాగనాడ్యః పలస్త్రయుక్తాః
శనైశ్చరస్యాభిహితాః సుపుణ్యాః
ఆద్యంతమధ్యే జపదానహోమం
కుర్వన్నవాప్నోతి సురేంద్రధామ॥

తాత్ప:— సూర్యునియొక్క నక్షత్రసంక్రమణమంగను, రాశి సంక్రమణమంగను పూర్వాపరములందు [illegible] ఘటికలు పుణ్య ప్రదములు. ఈ ప్రకారముగనే చంద్రునకు ఒకఘటిక పదమూడు విఘటికలును, కుజునకు నాల్గు ఘటికల ఒక విఘటికయు, బుధునకు మూడు ఘటికల పదినాల్గు విఘటికలును, గురునకు నాల్గు ఘటికల [illegible] విఘటికలును, శుక్రునకు నాల్గు ఘటికల [illegible] విఘటికయు, శనికి రెండు [illegible] ఘడియల [illegible] విఘటికల పుణ్యకాలమగును. ఇవన్నియు సంక్రమణ ప్రవేశ [illegible] పూర్వా[illegible] తెలియవలెను. రాత్రికాలముగ చంద్రాది గ్రహములకు సంక్రమణ ప్రవేశమైనప్పుడా రాత్రికాలమంతయు పుణ్యకాలము సంభవించును గాని సూర్యసంక్రమణమునకువలె [illegible] కాలమంతయు పుణ్యకాలము సంభవింపదు. సూర్య సంక్రాంతి పుణ్యకాల నిర్ణయము పంచాంగ పంక్తి యందే వ్రాయబడియున్నవి గాన వానిని మరల [illegible] స్నానదానాది క్రియ లొనర్చవలయును.

——♦ శుభ కర్మణాం సంక్రమణే త్యాజ్యఘటికాః ♦——

శ్లో॥ రేవద్వ్యంక [illegible] నాడ్యో [illegible] కాః స్వస్యసంక్రమాత్ ।
వర్జ్యాస్సంక్రమణే [illegible] ప్రాయోర్క [illegible] తినిర్ణితాః ॥

తాత్ప — సూర్యసంక్రాంతియందు సంక్రమణ ప్రవేశమాయమునకు పూర్వాపరములందు 33 ఘడియల కాలమును, చంద్రసంక్రాంతియందు 2 ఘడియల కాలమును కుజ సంక్రాంతియందు 9 ఘడియల కాలమును, బుధ సంక్రాంతియందు 6 ఘడియల కాలమును, గురు సంక్రాంతియందు 8 ఘడియల కాలమును, శుక్ర సంక్రాంతియందు 9 ఘడియల కాలమును, శని సంక్రాంతియందు 16 ఘడియల కాలమును వివాహోపనయనాది [illegible] శుభకార్యములందు విడువవలయును కాని సూర్యసంక్రమణము మేష - కర్కాటక - తులా - [illegible] సంక్రమణ ప్రవేశ[illegible], దానికి పూర్వ[illegible], పర[illegible] మొత్తము [illegible] దినములను [illegible] [illegible] [illegible] శాస్త్రము

—. [illegible] కాలావధియు .—

——♦ సూర్యసంక్రాంతి ప్రవేశములు ♦——

[illegible] 3 బుధ	[illegible] 3-(0	రేవత్యాం [illegible] [illegible]
,, [illegible] [illegible]	[illegible] 1-(0	శ్విన్యాం [illegible] [illegible]
వైశాఖ శు 1 [illegible]	[illegible] 4-(0	భరణ్యాం [illegible] [illegible]
,, శు 14 [illegible]	10- 5-(0	కృత్తికాయాం [illegible] [illegible]

వైశాఖ బ ౧౪ మంగ	24- 5-60	రోహిణ్యాంరవిః ౨౯-౫౪
జ్యేష్ఠ శు ౧౩ మంగ	7- 6-60	మృగశీర్షాయాంరవిః ౨౪-౩౬
,, బ ౧౩ మంగ	21- 6-60	ఆర్ద్రాయాంరవిః ౨౨-౧౬
ఆషాఢ శు ౧౧ మంగ	5- 7-60	పునర్వసౌ రవిః ౨౦-౫౮
,, బ ౧౧ మంగ	19- 7-60	పుష్యమ్యాంరవిః ౧౯-౫౦
శ్రావణ శు ౧౦ మంగ	2- 8-60	ఆశ్లేషాయాంరవిః౧౬-౪౪
,, బ ౧౦ మంగ	16- 8-60	మఘాయాంరవిః ౧౧-౦
భాద్రపద శు ౮ మంగ	30- 8-60	పూర్వఫల్గున్యాంరవిః ౦-౩౬
,, బ ౭ సోమ	12- 9-60	ఉత్తరఫల్గున్యాంరవిః౪౫-౧౪
ఆశ్వయుజ శు ౬ సోమ	26- 9-60	హస్తాయాంరవిః ౨౩-౫౯
,, బ ౫ ఆది	9-10-60	చిత్రాయాంరవిః ౫౬-౨౨
కార్తిక శు ౩ ఆది	23-10-60	స్వాత్యాంరవిః ౨౨-౧౫
,, బ ౨ శని	5-11-60	విశాఖాయాంరవిః౪౨-౨౫
,, బ ౧౪ శుక్ర	18-11-60	అనూరాధాయాంరవిః౫౬-౫౮
మార్గశిర శు ౧౪ శుక్ర	2-12-60	జ్యేష్ఠాయాంరవిః ౭-౨౩
,, బ ౧౨ గురు	15-12-60	మూలాయాంరవిః౧౪-౩౬
పౌష శు ౧౧ బుధ	28-12-60	పూర్వాషాఢాయాంరవిః౧౯-౩౬
,, బ ౮ మంగ	10- 1-61	ఉత్తరాషాఢాయాంరవిః౨౪-౩౦
మాఘ శు ౭ సోమ	23- 1-61	శ్రవణాయాంరవిః౩౦-౧౦
,, బ ౪ ఆది	5- 2-61	ధనిష్ఠాయాంరవిః ౩౮-౨
ఫాల్గుణ శు ౪ శని	18- 2-61	శతతారాయాంరవిః౪౯-౨౩
,, బ ౨ శని	4- 3-61	పూర్వాభాద్రాయాంరవిః౫-౩౯

—♦ కుజనక్షత్రప్రవేశములు ♦—

చైత్ర శు ౬ శని	2- 4-60	శతతారాయాంకుజః ౧౨-౧౩
,, బ ౯ మంగ	19- 4-60	పూర్వాభాద్రాయాంకుజః౩౦-౪౯
వైశాఖ శు ౧౦ శుక్ర	6- 5-60	ఉత్తరాభాద్రాయాంకుజః౫౩-౨౮
,, బ ౧౪ మంగ	24- 5-60	రేవత్యాంకుజః ౨౬-౧౫
జ్యేష్ఠ బ ౨ శని	11- 6-60	అశ్విన్యాంకుజః ౧౬-౧౭
ఆషాఢ శు ౧౦ సోమ	4- 7-60	భరణ్యాంకుజః ౧౦-౫౫
ఆషాఢ బ ౧౦ సోమ	18- 6-60	కృత్తికాయాంకుజః ౨౪-౨౨
శ్రావణ శు ౧౫ ఆది	7- 8-60	రోహిణ్యాంకుజః ౧౧-౨౦
భాద్రపద శు ౬ ఆది	28- 8-60	మృగశీర్షాయాం కుజః ౨౨-౧౭
ఆశ్వయుజ శు ౧ బుధ	21- 9-60	ఆర్ద్రాయాంకుజః ౬-౧౦
కార్తిక శు౧ శుక్ర	21-10-60	పునర్వసౌ కుజః ౫౪-౫౨
మార్గశిర బ ౩౦ ఆది	18-12-60	ఆర్ద్రాయాంవక్రీకుజః ౩౪-౨౯

——♦ బుధ నక్షత్ర ప్రవేశములు ♦——

చైత్ర శు ౨ మంగ	29- 3-60	పూర్వాభాద్రాయాంబుధః౨౬-౫౫
,, బ ౨ బుధ	13- 4-60	ఉత్తరాభాద్రాయాంబుధః౨౨-౫౨
,, బ ౧౩ శని	23- 4-60	రేవత్యాం బుధః ౨-౨
వైశాఖ శు ౫ ఆది	1- 5-60	అశ్విన్యాం బుధః ౨-౩౫
,, శు ౧౨ ఆది	8 -5-60	భరణ్యాం బుధః ౬-౩౪
,, బ ౪ శని	14- 5-60	కృత్తికాయాం బుధః ౩౧-౫౩
,, బ ౧౦ శుక్ర	20- 5-60	రోహిణ్యాం బుధః ౩౯-౦

జ్యేష్ఠ శు ౧ గురు	26-5-60	మృగశీర్షాయాం బుధః ౫౪-౬
,, శు ౭ గురు	2- 6-60	ఆర్ద్రాయాం బుధః ౫౦-౫౧
,, బ ౨ శని	11- 6-60	పునర్వసౌ బుధః ౧౪-౨౯
,, బ ౧౪ గురు	23- 6-60	పుష్యమ్యాం బుధః ౪౬-౧౩
ఆషాఢ బ ౫ బుధ	13- 7-60	పునర్వసౌ వక్రీబుధః ౩౧-౧౭
శ్రావణ బ ౨ సోమ	8-8-60	పుష్యమ్యాం బుధః ౬-౩౨
,, బ ౧౦ మంగ	16-8-60	ఆశ్లేషాయా బుధః ౫౧-౧౧
భాద్రపద శు ౧ మంగ	23-8-60	మఘయాం బుధః ౪౫-౩౮
,, శు ౮ మంగ	30-8-60	పూర్వఫల్గున్యాం బుధః ౨౯-౨౮
,, బ ౧ మంగ	6-9-60	ఉత్తర ఫల్గున్యాం బుధః ౩౪-౨
,, బ౯ బుధ	14-9-60	హస్తాయాం బుధః ౨౧-౩౭
ఆశ్వయుజ శు ౨ గురు	22-9-60	చిత్రాయాం బుధః ౩౨-౬
,, శు ౧౧శని	1-10-60	స్వాత్యాం బుధః ౪౧-౨
,, బ ౭ బుధ	12-10-60	విశాఖాయాం బుధః ౧౬-౫౨
కార్తీక బ ౬ బుధ	9-11-60	స్వాత్యాం వక్రీ బుధః ౧౧-౨౫
మార్గశిర శు ౭ శుక్ర	25-11-60	విశాఖాయాం బుధః ౧౫-౧౭
,, బ ౨ సోమ	5-12-60	అనూరాధాయాం బుధః ౨౩-౫౭
,, ౧౧ బుధ	14-12-60	జ్యేష్ఠాయాం బుధః ౧౯-౫
పౌష శు ౫ గురు	22-12-60	మూలాయాం బుధః ౫౮-౪౫
,, శు ౧౪ శని	31-12-60	పూర్వాషాఢాయాం బుధః ౨౭-౫౮
,, బ ౬ ఆది	8-1-61	ఉత్తరాషాఢాయాం బుధః ౪౩-౬
,, బ ౧౪ సోమ	16-1-61	శ్రవణాయాం బుధః ౪౧-౦
మాఘ శు ౮ మంగ	24 -1-61	ధనిష్ఠాయాః బుధః ౭౧-౧౧
,, బ ౧ బుధ	1- 2-61	శతతారాయాంబుధః౨ ౦-౪౩
ఫాల్గుణ శు ౧౦ శుక్ర	21- 2-61	ధనిష్ఠాయాంవక్రీ బుధః౪౮-౫౩

—♦ గురునక్షత్ర ప్రవేశములు ♦—

మార్గశిర శు ౧౧ మంగ	29- 11-60	పూర్వాషాఢాయాంగురుః ౧-౫౦
మాఘ శు ౧౦ గురు	26- 1-61	ఉత్తరాషాఢాయాంగురుః౨౧-౨౨

—♦ శుక్రనక్షత్ర ప్రవేశములు ♦—

చైత్ర శు ౧౦ బుధ	6- 4-60	ఉత్తరాభాద్రాయాంశుక్రః ౪౧-౮
,, బ ౬ ఆది	17-4-60	రేవత్యాం శుక్రః ౩౧-౩౭
వైశాఖ శు ౨ గురు	28-4-60	అశ్విన్యాం శుక్రః ౨౨-౨౦
,, శు ౧౩ సోమ	9-5-60	భరణ్యాం శుక్రః ౧౩-౦
,, బ ౧౦ శుక్ర	20-5-60	కృత్తికాయాం శుక్రః ౫-౧౫
జ్యేష్ఠ శు ౫ సోమ	30-5-60	రోహిణ్యాం శుక్రః ౫౬-౪౭
,, బ ౧ శుక్ర	10-6-60	మృగశీర్షాయాం శుక్రః ౪౭-౨౯
,, బ ౧౩ మంగ	21-6-60	ఆర్ద్రాయాం శుక్రః ౩౯-౫౦
ఆషాఢ శు ౮ శని	2- 7-60	పునర్వసౌ శుక్రః ౩౦-౩౯
,, బ ౫ బుధ	13-7-60	పుష్యమ్యాం శుక్రః ౨౧-౭
శ్రావణ శు ౧ ఆది	24-7-60	ఆశ్లేషాయాం శుక్రః ౯-౫౫
,, శు ౧౨ గురు	4-8-60	మఘాయాం శుక్రః ౦-౩౬
,, బ ౮ ఆది	14-8-60	పూర్వఫల్గున్యాం శుక్రః ౪౯-౫౧

భాద్రపద శు ౭ గురు 25-8-60	[illegible]
,, శు ౧౫ సోమ 5-9-60	హస్తాయాం [illegible]
,, బ ౧౧ శుక్ర 16-9-60	చిత్తాయాం [illegible]
ఆశ్వయుజ [illegible] 27-9-60	స్వాత్యాం [illegible]
,, [illegible] 8-10-60	విశాఖాయాం [illegible]
,, [illegible] ౧౩ మంగ 13-10-60	[illegible]
కార్తిక [illegible] 25-10-60	[illegible]
,, [illegible] బుధ 9-11-60	[illegible]
మార్గశిర [illegible] 20-11-60	[illegible]
,, శు ౧౩ గురు 1-12-60	[illegible]
,, బ ౧౦ మంగ 13-12-60	[illegible]
పౌష శు ౭ శని 24-12-60	ధనిష్ఠాయాం [illegible]
,, బ ౩ గురు 5-1-61	శతతారాయాం శుక్ర [illegible]
మాఘ శు ౧ మంగ 17-1-61	పూర్వాభాద్రపదాయాం శుక్ర [illegible]
,, శు ౧౩ ఆది 29-1-61	ఉత్తరాభాద్రపదాయాం శుక్ర [illegible]
మాఘ బ ౧౨ ఆది 12-1-61	రేవత్యాంశుక్ర [illegible]
ఫాల్గుణ శు ౧౫ గురు 2-2-61	అశ్విన్యాంశుక్ర [illegible]

—♦ శనినక్షత్ర ప్రవేశములు ♦—

